జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 244 | హైదరాబాద్, జూన్ 24 శుక్రవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00



# భూ పందేరం.. కేసీఆర్‌కు హైకోర్టు నోటీసులు !

హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ ముఖ్యమంత్రి , టీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. విలువైన స్థలాన్ని టీఆర్ఎస్ ఆఫీస్ కోసం అక్రమంగా కేటాయించారని రిటైర్డ్ ఉద్యోగి మహేశ్వర్‌రాజ్.. హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో, పిటిషన్‌పై హైకోర్టు గురువారం విచారణ చేపట్టింది. విచారణ అనంతరం హైకోర్టు.. సీఎం కేసీఆర్, పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డితో పాటు సీఎస్, సీసీఎల్ఏ, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ఉన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులపై నాలుగు వారాల్లో కౌంటర్లు దాఖలు చేయాలని అత్యున్నత నాయ్యస్థానం ఆదేశించింది. హైదరాబాద్ జిల్లా టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం కోసం రాష్ట్ర ప్రభుత్వం బంజారాహిల్స్‌లో 4,935 చదరపు గజాల స్థలాన్ని కేటాయించింది. హైదరాబాద్ జిల్లా షేక్‌పేట మండలం/గ్రామం, ఎన్బీటీ నగర్ వరిధిలోని బంజారాహిల్స్ రోడ్ నం.12 వద్ద సర్వే నంబర్ 18/పీ, 21/పీలో ఈ స్థలం ఉంది. ఈ మేరకు సీఎస్ సోమేశ్‌కుమార్ మే 11వ తేదీన ఉత్తర్వులు జారీ చేశారు. ధరను ఖరారు చేసే ప్రక్రియను పెండింగ్‌లో ఉంచినట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీన్ని త్వరగా పూర్తి చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. హైదరాబాద్ జిల్లా పార్టీ కార్యాలయం కోసం సదరు స్థలం కేటాయించాలని జిల్లా కలెక్టర్ ఈ నెల 9న ప్రతిపాదనలు పంపగా 10న సీసీఎల్ఏ ఆమోదముద్ర వేసింది. ఈ కేటాయింపు అక్రమం అని విపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. ప్రస్తుతం తెలంగాణ భవన్ పేరుతో పార్టీ రాష్ట్ర కార్యాలయం ఉంది. ఆ సమీపంలోనే రంగారెడ్డి జిల్లా కార్యాలయం కోసం అంటూ ఈ స్థలం కేటాయించడంపై విమర్శలు చేస్తున్నారు. ప్రజా ఆస్తులను అప్పనంగా కొట్టేస్తున్నారని కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పించారు. ప్రతీ జిల్లాలోనూ టీఆర్ఎస్ కార్యాలయాల కోసం స్థలాలను ప్రభుత్వం కేటాయించింది.

# నెక్లెస్ రోడ్‌లో... రూ.10 కోట్లతో నీరా కేఫ్..

## ఆగస్టులో ప్రారంభించేందుకు సన్నాహాలు

హైదరాబాద్ ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన నీరా పాలసీలో భాగంగా రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా నెక్లెస్ రోడ్‌లో ఆధునిక పద్ధతుల్లో నీరా కేఫ్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ల క్రితం శ్రీకారం చుట్టింది. ఎన్నో బాలారిష్టాలను దాటు కుని ఆగస్టులో ప్రారంభానికి సిద్ధమవుతోంది. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ ఎస్ఏఐ) ఇప్పటికే అనుమతి మంజూరు చేయడంతో పనులు చకచకా సాగుతున్నాయి. తెలంగాణలోని సంప్రదాయ కులవృత్తుల్లో ఎన్నో ఆధునిక పద్ధతులు వస్తున్నా, కల్లు గీత వృత్తి మాత్రం ఇంకా



సాంప్రదాయబద్ధంగానే సాగుతోంది. పట్టణాల నుంచి మొదలుకొని గ్రామాల వరకు లిక్కర్ విచ్చలవిడిగా అందుబాటులోకి వచ్చిన తర్వాత గీత కార్మికులు ఉత్పత్తి చేసే తాటి, ఈత కల్లుకు డిమాండ్ తగ్గింది. దానికి తోడు ఈ వృత్తి అత్యంత ప్రమాదకరంగా ఉండటంతో నేటితరం అటు వైపు కన్నెత్తి చూడటం లేదు. ఈ నేపథ్యంలో తెలంగాణ సర్కార్ కులవృత్తులకు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు చేస్తున్న ప్రయత్నంలో భాగంగానే నీరా పాలసీని రూపొందించారు. అందులో భాగంగానే రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్ట్‌గా (మిగతా 2లో..)

# తెలంగాణ వర్సిటీల్లో నియామకాలకు కామన్ బోర్డు ఏర్పాటు



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో సిబ్బంది నియామకానికి ఉమ్మడి బోర్డు ఏర్పాటైంది. యూనివర్సిటీల్లోని టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది నియామకాల ప్రక్రియను ఈ బోర్డు ద్వారా చేపట్టనున్నారు. మెడికల్ వర్సిటీ మినహా మిగతా 15 యూనివర్సిటీల్లో నియామకాలను కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా భర్తీ చేయనున్నారు. కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డుకు చైర్మన్‌గా ఉన్నత విద్యామండలి చైర్మన్ వ్యవహరించనున్నారు. బోర్డు కన్వీనర్‌గా కళాశాల విద్యాశాఖ కమిషనర్, సభ్యులుగా విద్యాశాఖ, ఆర్థిక శాఖ కార్యదర్శులు కొనసాగనున్నారు. ఈ మేరకు నియామక బోర్డు ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జీవో 16ను జారీ చేసింది.

# కేంద్రమంత్రి హరిదీప్ సింగ్‌తో .. మంత్రి కేటీఆర్ భేటీ



న్యూఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి:ఢిల్లీలో కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి హరిదీప్ సింగ్ పూరీతో రాష్ట్ర ఐటీ, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి కేటీఆర్ గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. హైదరాబాద్ మురుగునీటి పారుదల ప్లాన్‌కు ఆర్థిక సాయం చేయాలని కేంద్రమంత్రిని కేటీఆర్ కోరారు. ఎస్‌టీపీల నిర్మాణాలకు రూ. 8,654.54 కోట్లు ఖర్చు అవుతుందని కేటీఆర్ తెలిపారు. ప్రాజెక్టు వ్యయంలో మూడో వంతు అమృత్-2 కింద రూ. 2,850 కోట్లు ఇవ్వాలని వినతి చేశారు. హైదరాబాద్‌లో వ్యక్తిగత రాపిడ్ ట్రాన్సిట్ కారిడార్‌కు సహకరించాలని కేంద్రమంత్రిని కేటీఆర్ కోరారు.

# ఎన్ఐఏ అదుపులో హైకోర్టు న్యాయవాదులు శిల్ప, దేవేంద్ర..



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: మూడున్నరేళ్ళ క్రితం నమోదైన మిస్సింగ్ కేసుకు సంబంధించిన విచారణలో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) హైదరాబాద్‌తో పాటు వేర్వేరు ప్రాంతాలలో గురువారం విస్తృత సోదాలను జరిపింది. ఈ సోదాల అనంతరం హైకోర్టు న్యాయవాదులు చుక్క శిల్ప, దొంగరి దేవేంద్రను అదుపులోకి తీసుకున్న అధికారులు మాదాపూర్‌లోని కార్యాలయంలో విచారిస్తున్నారు. వేర్వేరు బృందాలుగా విడిపోయిన ఎన్ఐఎ అధికారులు ఉప్పల్ చిలుకానగర్‌లోని హైకోర్టు న్యాయవాది శిల్ప ఇంట్లో సోదాలు జరిపారు. ఈ సందర్భంగా కొన్ని డాక్యుమెంట్లు, కొంత విప్లవ సాహిత్యాన్ని అదుపులోకి తీసుకున్న అధికారులు శిల్పను అదుపులోకి తీసుకున్నారు. గతంలోనూ ఎల్‌బీ నగర్, ములుగు, గద్వాల, చర్ల పోలీసుస్టేషన్‌లతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోనూ నమోదైన పలు కేసుల్లోనూ శిల్పను అధికారులు విచారిస్తున్నారు. మరికొన్ని ఎన్ఐఎ బృందాలు మేడిపల్లి, పర్వతాపూర్‌లతో పాటు మెదక్ జిల్లా చేగుంటలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల అనంతరం హైకోర్టు న్యాయవాది దేవేంద్రను కూడా అదుపులోకి తీసుకుని మాదాపూర్‌లోని కార్యాలయానికి తరలించారు. గతంలో ఏవోబీ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన ప్రభాకర్ భార్యే దేవేంద్ర. గతంలో శిల్ప, దేవేంద్రలు చైతన్య మహిళా సంఘం (సీఎంఎస్) లో కీలకంగా పని చేశారు. మెదక్ జిల్లా చేగుంటలోని మావోయిస్టు అగ్రనేత దుబాషి శంకర్ కుమారుడి నివాసంలోనూ ఎన్ఐఎ సోదాలు జరిపింది. ఎన్ఐఎ సోదాలన్నీ గురువారం తెల్లవారు జాము నుంచే మొదలయ్యాయి. (మిగతా 2లో..)

# మహారాష్ట్రలో హాట్ టాపిక్‌గా మారిన నెంబర్ గేమ్!



ముంబై, ప్రజాపాలన ప్రతినిధి: మహారాష్ట్ర సస్పెన్స్ అంతకంతకూ పెరిగిపోతుంది. వేగంగా మారుతున్న రాజకీయ సమీకరణాలు తీవ్ర ఉత్కఠ రేపుతున్నాయి. ప్రస్తుతం మహారాష్ట్ర రాజకీయాల్లో నంబర్ గేమ్ హాట్ టాపిక్‌గా మారింది. మహా వికాస్ అఘాడీ ప్రభుత్వంలోని భాగస్వామ్యమైన శివసేన పార్టీలో చీలిక దాదాపు ఖరారైనట్లు కనిపిస్తోంది. ఉద్ధవ్ ఠాక్రే గురువారం ఉదయం తన నివాసంలో పార్టీ ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆదిత్య ఠాక్రేతో సహా 13 మంది ఎమ్మెల్యేలు మాత్రమే పాల్గొన్నారు. మరోవైపు ఉద్ధవ్ ఠాక్రేపై తిరుగుబాటు చేసిన ఏక్‌నాథ్ షిండేకు మద్దతిస్తున్న శివసేన ఎమ్మెల్యేల సంఖ్య క్రమంగా పెరగుతుంది. తాజాగా విడుదల చేసిన వీడియో ప్రకారం ఏక్‌నాథ్ షిండే వర్గంలో ప్రస్తుతం 42 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. (మిగతా 2లో..)

# జీశాట్-24 విజయవంతం..

## ఫ్రెంచ్ గయానా నుంచి ప్రయోగం..




కౌరు, ఫ్రెంచ్ : ప్రజాపాలన ప్రతినిధి: దేశీయ డీటీహెచ్ అవసరాల కోసం ఇస్రో ప్రత్యేకంగా రూపొందించిన జీశాట్-24 ఉపగ్రహ ప్రయోగం విజయవంతమైంది. ఫ్రెంచ్ కంపెనీ 'ఏరియన్ స్పేస్' కౌరులోని ఫ్రెంచ్ గయానా అంతరిక్ష కేంద్రం నుంచి జీశాట్-24ని నింగిలోకి పంపింది. ఏరియన్-5 రాకెట్ ద్వారా శాటిలైట్‌ను భూస్థిర కక్ష్యలో ప్రవేశపెట్టింది. తమ వాహకనౌక ద్వారా రెండవ ప్యాసింజర్ అయిన జీశాట్-24 విజయంతంగా వేరు చేయబడిందని, ఈ మేరకు సిగ్నల్స్ కూడా అందాయని ఏరియన్‌స్పేస్ ట్విటర్ వేదికగా ప్రకటన చేసింది. తమపై నమ్మకం ఉంచిన ఎన్ఎస్ఐఎల్-ఇండియాకు ధన్యవాదాలు తెలిపింది. ఈ ప్రయోగంలో భాగంగా ఎయిర్‌బస్ డిఫెన్స్ అండ్ స్పేస్‌కు చెందిన ఎంఈఏఎస్ఏటీ-3డీ, ఒక మల్టీ-మిషన్ కమ్యూనికేషన్స్ శాటిలైట్‌లను కూడా ప్రయోగించినట్టు పేర్కొంది. ఫ్రెంచ్ కాలమానం ప్రకారం సాయంత్రం 6:50 గంటల సమయంలో లాంచింగ్ జరిగింది. గయానా స్పేస్ సెంటర్ నుంచి ఇది 113వ ప్రయోగం.

జీశాట్-24 ప్రత్యేకతలు.. ఉపయోగాలు..

జీశాట్-24 అనేది ఒక కమ్యూనికేషన్స్ శాటిలైట్. ఉపగ్రహం బరువు 4180 కేజీలు. దీని ద్వారా దేశవ్యాప్తంగా డీటీహెచ్ అప్లికేషన్ అవసరాలను తీర్చవచ్చు. ఏసియా-పసిఫిక్ ప్రాంతంలో బ్రాడ్ బ్యాండ్ కవరేజీని విస్తృత పరచవచ్చు. హై-క్వాలిటీతో టెలివిజన్, టెలికమ్యూనికేషన్స్, బ్రాడ్‌బ్యాండింగ్ సర్వీసులు అందించవచ్చు. భారతీయ డీటీహెచ్ కస్టమర్ల అవసరాలను దీనిద్వారా తీర్చవచ్చు. ఇస్రో వాణిజ్య విభాగం ఎన్ఎస్ఐఎల్ కోసం ఇస్రో ఈ ఉపగ్రహాన్ని రూపొందించింది. డిమాండ్-డ్రైవ్ తరహాలో ఇస్రో సిద్ధం చేసిన తొలి ఉపగ్రహం ఇదే. జీశాట్-24 శాటిలైట్‌కి అవసరమైన నిధులను ఎన్ఎస్ఐఎల్ సమకూర్చింది. దీంతో ఈ ఉపగ్రహాన్ని (మిగతా 2లో..)



## బ్యాంకర్లు రైతులకు సకాలంలో పంట రుణాలు అందించాలి: జెడ్పిటిసి అరిగెల నాగేశ్వర్ రావు



ఆసిఫాబాద్ జిల్లా జూన్ 23(ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లాలోని శంకర్లు రైతులకు సకాలంలో పంట రుణాలు అందించాలని తెరాస రాష్ట్ర సహాయ కార్యదర్శి, జడ్పీటీసీ, అరిగెల నాగేశ్వర్ రావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జన్నాపూర్ రైతు వేదికలో ఏర్పాటు చేసిన పంట రుణమేళా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగేశ్వర్ రావు మాట్లాడుతూ బ్యాంకర్లు రైతులకు సకాలంలో రుణాలు అందించడంతో వారుకి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. రైతులు కూడా వాటిని ఉపయోగించుకొని, సకాలంలో తిరిగి చెల్లించాలన్నారు. ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు. ఈనెల 28 నుండి రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాల్లో జమ అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ హనుమంతు, వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, సింగిల్విండో చైర్మన్ అలీ బిన్ అహమ్మద్, ఏవో ఖాదర్, బ్యాంకు అధికారులు రైతులు పాల్గొన్నారు.

## ఇండియన్ నావీ ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనపరిచిన భరత్ స్కూల్ విద్యార్థి



మధిర జూన్ 23 ప్రజాపాలన ప్రతినిధి ఖమ్మం జిల్లా మధిర పట్టణానికి చెందిన భరత్ విద్యా సంస్థలలో 2019-20 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన బాజినేని వంశీ ఇటీవల జరిగిన ఇండియన్ నావి డిఫెన్స్ అకాడమీ ఎంట్రన్స్ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఫ్రీ సీటు సాధించారు. ఈ సందర్భంగా గురువారం భరత్ విద్యాసంస్థల కరస్పాండెంట్ శీలం విద్యాలత వెంకటరెడ్డి ఆ విద్యార్థి ప్రత్యేకంగా అభినందించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ విద్యా సంవత్సరం చదివిన విద్యార్థులు దేశవిదేశాల్లో వివిధ కార్పొరేట్ సంస్థల్లో ఉన్నత స్థానంలో ఉద్యోగాలు నిర్వహిస్తున్నారని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు, రవీందర్ రెడ్డి, నాగరాజు, అజిమ్, భవాని,త్రివేణి,ప్రియాంక,పావని,రాజ్యలక్ష్మి, రమాదేవి టీవీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సకాలంలో పన్నులు చెల్లించాలి: మున్సిపల్ కమిషనర్



మధిర జూన్ 23 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలోని వ్యాపారులు ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించాలని మధిర మున్సిపల్ కమిషనర్ అంబటి రమాదేవి కోరారు గురువారం ఆమె విలేకరులతో 2022-23 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించిన ఇంటి పన్నులు ఈ నెల 30 లోపు చెల్లించిన వారికి ఏటువంటి అపరాధ రుసుం ఉండదని ఆమె తెలిపారు. ఈనెల 30 తరువాత ఇంటి పన్ను చెల్లించే వారికి అపరాధ రుసుంతో కలిపి చెల్లించాల్సి వస్తుందని ఆమె వెల్లడించారు. పట్టణ ప్రజలు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోగలరని ఆమె తెలిపారు. అదే విధంగా పంపు బిల్లులు మరియు ఇంటిపన్ను బకాయి చెల్లింపుదారులు వెంటనే ఆన్లైన్లో గానీ మునిసిపల్ కార్యాలయంలో కానీ మీ-సేవ లేదా మీ యొక్క వార్డు బిల్ కలెక్టర్కు చెల్లించవచ్చని ఆమె పేర్కొన్నారు. వ్యాపారములు చేసే ప్రతి ఒక్క వ్యాపారస్తులు ట్రేడ్ లైసెన్స్ లు మున్సిపల్ ఆఫీస్ లో తీసుకోవాలని లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.పన్నులు సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఆమె కోరారు.

## సాధారణ డెలివరీలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



ఆసిఫాబాద్ జిల్లా జూన్ 23 (ప్రజాపాలన,ప్రతినిధి) : జిల్లాలో సాధారణ డెలివరీలు జరిగే విధంగా వైద్యులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తో కలిసి వైద్య శాఖ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలలో హైరిస్క్ కేసులను ముందస్తుగా గుర్తించాలన్నారు. తల్లి గర్భం ధరించినప్పటినుండి పిల్లల బరువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. గిరిజనులలో పోషకాహార లోపంపై అవగాహన కల్పించి ఎప్పటికప్పుడు పౌష్టికాహారం అందజేయాలన్నారు. గర్భిణీలకు రక్త పరీక్షలు చేయడంతోపాటు తక్కువగా ఉంటే అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రసవం సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి మనోహర్, సుధాకర్ నాయక్, స్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

# కార్యకర్తల అభిప్రాయం తీసుకోకుండా నియామకాలు ఎలా చేస్తారు..?



బెల్లంపల్లి జూన్ 23 ప్రజా పాలన ప్రతినిధి: మంచిర్యాల జిల్లా తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఇటీవల నియమించిన నియామకం చెల్లదని, సీనియర్ కార్యకర్తల అభిప్రాయాలు తీసుకున్నకే అధ్యక్షుని ఎన్నిక జరిపించాలని పార్టీ సీనియర్ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. గురువారం నాడు మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీనియర్ కార్యకర్తలు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా పార్టీ కోసం కష్టపడుతున్న మండల అధ్యక్షుడు ఎండి. ఈసా, కష్టకాలంలో పార్టీకోసం ఎంతో కష్టపడి ప్రతి గ్రామంలో పార్టీని, కార్యకర్తలను, కాపాడుకుంటూ వస్తున్న మండల అధ్యక్షుడుని కాదని, ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించకుండా, రాత్రికి రాత్రే ఏ కార్యకర్తకు, నాయకులకు, తెలవకుండా అధిష్టానం పంపిన (బి, ఆర్ ఓ ) ఎన్నికల అధికారిని మభ్యపెట్టి నామినేషన్లు తీసుకోకుండా, ఏకగ్రీవంగా మండల అధ్యక్షుడుని ప్రకటించడం అన్యాయం, అక్రమం అని అన్నారు. ఈ విధంగా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం వల్ల పార్టీకి నష్టం కలుగుతుందని. టిఆర్ఎస్, బీఎస్పీ పార్టీలు మారిన, ఒకే కుటుంబంలోవున్న వారికి, డీసీసీ ప్రతినిధిగా, మండల అధ్యక్షులుగా పదవులు ఇవ్వడం సబబు కాదని, ఇలా చేయడం వల్ల పార్టీకి తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని. దీనిపై అధిష్టానం తగు చర్యలు తీసుకుంటూ, ప్రజాస్వామ్య పద్ధతిలో ఎలక్షన్ నిర్వహించాలని, సీనియర్ కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మండల అధ్యక్షులు ఎండి. ఈసా, పార్టీ సీనియర్ నాయకులు సుంకరి చంద్రయ్య, జైన సాంబయ్య, బియ్యాల నరేందర్, సాలిగామ మల్లేష్, షేక్ ఆయుబ్,కోరల శంకర్, డోగిరి విలాస్, మహేష్,రాజారాం, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు న్యాయవాది ఎండి. జుబైర్, యూత్ నాయకులు బత్తుల వంశీ, సింగారావు శ్రీధర్, ప్రణీత్, ప్రశాంత్, తదితరులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఆరికాయలపాడు గ్రామంలో సిసి కెమెరాల ప్రారంభోత్సవం



ఏన్కూరు, ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని ఆరికాయలపాడు గ్రామంలో బుధవారం రాత్రి కల్లూరుఏసిపి వెంకటేష్‌లి. జాతీయ ఉపాధ్యక్షులు మండడపు సాయిబాబు %జజ% కెమెరాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ వెంకటేష్ మాట్లాడుతూ గ్రామాల్లో %జజ% కెమెరాలు ఏర్పాటు చేయడం వలన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే గుర్తించే విధంగా ఉపయోగపడతాయని, ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని గ్రామాల్లో అరాచకాలు, దొంగతనాలు, గొడవలు జరిగే అవకాశం ఉండదని ఒకవేళ జరిగితే సీసీ పుటేజ్ ఆధారంగా వారిపై తగిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలకు సెల్ ఫోన్లు ఇవ్వవద్దని పిల్లలు సెల్ ఫోన్ వల్ల పూర్తిగా చెడిపోతున్నారని, తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఆయన అన్నారు. ఈరోజు యువత చెడిపోవడానికి సెల్ ఫోన్ ప్రధాన కారణమని ఆయన అన్నారు. దయచేసి తల్లిదండ్రులు తమ పిల్లలను కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన కోరారు. ఎక్కువ మైనర్ కేసులు వస్తున్నాయని ఆయన తెలిపారు. ప్రజలకు ఏదైనా అత్యవసరం అయితే 100 డయల్ చేయమని ఆయన అన్నారు. ప్రజలకు ఎప్పుడు మా పోలీస్ సేవలు అందుబాటులో ఉంటాయని ఆయన గ్రామ ప్రజలకు తెలియజేశారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఏసిపి, సిఐ , ఎస్సై, అలానే మండదపు సాయి బాబుని , సన్మానించారు. అనంతరం బొడ్రాయి సెంటర్ లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వియం బంజర సిఐ హనూక్ ఎస్సై . సాయి కుమార్ , ఎంపీపీ ఆరెం వరలక్ష్మి, సర్పంచ్ దుగ్గిరాల ముత్తమ్మ గారు, ఉప సర్పంచ్ గుడ్ల వెంకటేశ్వరావు, వార్డు సభ్యులు బట్టు హనుమంత్ రెడ్డి , పొరల విజయ , చేతులు సాయమ్మ , రేపల్లెవాడ ఎంపీటీసీ లక్ష్మణ్ నాయక్ , గద్దలగూడెం సర్పంచ్ పుల్లూరు వెంకటేశ్వర్లు , గిరిజన సంఘం నాయకులు బానోతు బాలాజీ గారు, దొంత బోయిన నాగేశ్వరావు , మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జాకోరల నుండి కాపాడండి

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొమ్మెన హరీష్ గౌడ్**



బెల్లంపల్లి జూన్ 23 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి పట్టణం లోని కూరగాయల మార్కెట్ ఆనుకొని ఉన్న కోట్లాది రూపాయల విలువ చేసే స్థలాన్ని, స్థానిక ఎమ్మెల్యే అనుచరులు కబ్జా చేస్తూ ఆక్రమించుకున్నారని ,అతి విలువైన భూమినీ వారి చెర నుండి కాపాడాలని జిల్లా ఉన్నతాధికారులకు బిజెపి జిల్లా అధికార ప్రతినిధి హరీష్ గౌడ్ గురువారం విజ్ఞప్తి చేశారు. 2 కోట్ల రూపాయలతో (అర్బన్ ఫైనాన్సు నిధుల నుండి ) బెల్లంపల్లి లో కూరగాయల మార్కెట్ నిర్మాణమని గత మూడు సంవత్సరాల క్రితం, దాదాపు వెయ్యి మంది కూరగాయలు అమ్ము కునే విధంగా మార్కెట్ నిర్మాణం చేస్తామనీ, మాయ మాటలు చెప్పి, కూరగాయలు అమ్మే వారిని అక్కడ నుంచి బలవంతంగా ఖాళీ చేయించి, చిరు వ్యాపారుల స్టాల్స్ తొలగించి, మార్కెట్ కమిటీ బిల్డింగ్ ముందు వున్న కోట్ల విలువయిన భూమిని ఎమ్మెల్యే అనుచరులు కబ్జా చేస్తున్నారని, ఈ విషయంపై ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినాబెల్లంపల్లి మున్సిపల్ అధికారులు, మండల రెవెన్యూ అధికారులు, మార్కెట్ స్థలం ముందు అక్రమంగా వేసిన పెన్సింగ్ పోల్స్ ను తీసి వేయటం లేదనీ, ఇప్పటికైనా పోల్స్ ను ఫెన్సింగ్ ను తొలగించకపోతే మండల రెవెన్యూ కార్యాలయం మరియు మున్సిపల్ ఆఫీస్ ముందు బి జె పి ఆధ్వర్యములో ముట్టడి జరుగుతుందనీ ఆయన హెచ్చరించారు. అట్టి స్థలంలో స్థానిక పర్మినెంట్ కూరగాయల వ్యాపారుల తోపాటు వివిధ గ్రామాల నుండి కూరగాయలు తీసుకొని వచ్చి అమ్ముకునే వారికి ఆ స్థలాన్ని కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా స్పందించి, అక్రమంగా కబ్జా చేసిన భూములలో వేసిన పోల్స్ ని, పెన్సింగ్ ను తొలగించక పోతే, కార్యాలయాల ముట్టడి చేసి, కోర్ట్ ని ఆశ్రయించి, ప్రభుత్వ అధికారులను కోర్ట్ మెట్లు ఎక్కించి కోర్ట్ ద్వారా శాకాపరమైన చర్యలు తీసుకునేలా బి జె పి పక్షాన పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు.

## నెక్లెస్ రోడ్‌లో... రూ.10 కోట్లతో నీరా కేఫ్..

(మొదటి పేజీ తరువాయి)

నెక్లెస్ రోడ్‌లో రూ. 10 కోట్లతో నీరా కేఫ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే నిర్మాణం చివరి దశకు చేరుకుంది. ఒకేసారి 200మందికి పైగా ఆతిథ్యం అందించేలా దీనిని నిర్మిస్తున్నారు. కాస్మోపాలిటన్ కల్చర్‌ను తలదన్నే ఫర్నీచర్ ఇతర సౌకర్యాలను ఇందులో ఏర్పాటు చేస్తున్నారు. నీరా, జగ్గర్ తదితర ఉత్పత్తులను తయారు చేసి ఈ కేఫ్‌లో విక్రయించనున్నారు. ప్రకృతిపరంగా లభించే ఈ ఉత్పత్తులు మనుషుల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తా యని వైద్యులు సైతం చెబుతున్న నేపథ్యంలో ఈ కేఫ్‌ను అనుకున్న దాని కంటే ఎక్కువగా ప్రజలు ఆదరిస్తారని భావిస్తున్నారు.

**త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా నీరా కేఫ్‌లు..**

హైదరాబాద్‌లో పైలట్ ప్రాజెక్ట్‌గా ఏర్పాటు చేయనున్న నీరా కేఫ్ సక్సెస్‌ను బట్టి త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా నీరా కేఫ్‌లను ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర ఆబ్కారి శాఖ ఆధ్వర్యంలో ప్రణాళికను రూపొందించారు. నెక్లెస్ రోడ్‌లో ఏర్పాటు చేసిన కేఫ్ ఫలితాల ఆధారంగా ఏమైనా ఉత్పత్తులు, అమ్మకాల విషయంలో ఏమైనా మార్పులు చేర్పులు చేసి వాటిని మరింత ఆధునికంగా ఏర్పాటు చేసే ఆలోచనలో సర్కార్ ఉన్నట్టు తెలుస్తోంది. ముందుగా అన్ని జిల్లా కేంద్రాలు, ఆ తర్వాత తాలుకా, మండల కేంద్రాల వారిగా విస్తరించనున్నట్టు సమాచారం.

## ఎన్ఐఏ అదుపులో హైకోర్టు న్యాయవాదులు శిల్ప, దేవేంద్ర..

(మొదటి పేజీ తరువాయి)

**సోదాలకు కారణం**

తన కూతురు కిడ్నాప్‌నకు గురైందని డిసెంబర్ 2017లో ఏపీలోని విశాఖపట్టణంలోని పెద్దబాయిల పోలీసుస్టేషన్‌లో హైదరాబాద్ కాప్రాలోని సాయిబాబానగర్‌లో నివసించే రాధ తల్లి పల్లెపాటి పోచమ్మ ఫిర్యాదు చేసింది. మావోయిస్టు అనుబంధ సంస్థ సీఎంఎస్ నాయకులు కిడ్నాప్ చేసి రాధను బలవంతంగా మావోయిస్టు పార్టీలో చేర్చుకున్నారని ఆరోపించింది. నర్సింగ్ కోర్సు చేస్తున్న తన కూతురితో శిల్ప, స్వప్న, దేవేంద్రలు తరచూ తమ ఇంటికి వచ్చే వారని, విప్లవంపై ఆమెకు నూరిపోసి ఏవోబీలోని మావోయిస్టు అగ్రనేతలు ఉదయ్, అరుణల వద్ద మావోయిస్టు ఉద్యమంలో చేర్పించారని పోచమ్మ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ ఇంటికి తరచూ సీఎంఎస్ నేతలు దేవేంద్ర, స్వప్న, శిల్ప వచ్చే వారని వెల్లడించింది. వైద్యం పేరుతో దేవేంద్ర తన కూతురిని తీసుకు వెళ్ళారని రాధ తల్లి ఫిర్యాదు చేసింది. రాధ అదృశ్యంపై డిసెంబర్ 2017లో విశాఖపట్టణంలో మిస్సింగ్ కేసు నమోదవగా, రాధను మావోయిస్టులలో చేర్చారంటూ న్యాయవాది శిల్పపై ఆరోపణలు వచ్చాయి. కిడ్నాప్ ఫిర్యాదుపై ఈ ఏడాది జనవరిలో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పెద్దబాయలు పోలీసులు సీఎంఎస్ సభ్యులు కళాశాలలు, పాఠశాలలు, హాస్టళ్ళను సందర్శించి పేద మహిళలకు సాధికారతపై ఉపన్యాసాలు ఇస్తున్నారని, వారికి ఉపాధి కల్పిస్తామని మావోయిస్టు పార్టీలో చేరేలా ప్రేరేపిస్తున్నారని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఈ ఏడాది మే 31వ తేదీన ఈ కేసును ఎన్ఐఏకు అప్పగించి దర్యాప్తు జరపాలని ఆదేశించింది. దీంతో జూన్ 3 వ తేదీన ఎఫ్ఐఆర్ నమోదు చేసిన ఎన్ఐఏ విచారణ చేపట్టింది. కేసు దర్యాప్తులో భాగంగానే దాడులు జరిగినట్లు అధికారులు తెలిపారు.

## మహారాష్ట్రలో హాట్ టాపిక్‌గా మారిన నెంబర్ గేమ్!

(మొదటి పేజీ తరువాయి)

వీరిలో 35 మంది శివసేన, ఏడుగురు స్వతంత్ర ఎమ్మెల్యేలు ఉన్నారు.

**శివసేన, బీజేపీతో చేతులు కలపాలి: షిండే**

మరోవైపు గౌహతిలో శివసేన రెబల్ ఎమ్మెల్యేలు ప్రదర్శన నిర్వహించారు. రాడిసన్ హోటల్‌లో ఉన్న ఎమ్మెల్యేలంతా ఒకే వేదికపై వచ్చారు. మొత్తం 42 మంది ఎమ్మెల్యేలతో షిండే వీడియో విడుదల చేశారు. సీఎం పీఠం నుంచి ఉద్ధవ్ థాక్రే దిగిపోవడం తమకు ముఖ్యం కాదని ఏక్‌నాథ్ షిండే అన్నారు. శివసేన, బీజేపీతో చేతులు కలపాలని కోరారు. ఇదిలా ఉండగా గౌహతిలోని రాడిసన్ బ్లూ హోటల్ వద్ద భారీ భద్రత ఏర్పాటు చేశారు.

**శివసేన బలంగా ఉంది: సంజయ్ రౌత్**

అయితే గౌహతి గ్రూప్‌లో 22 మంది ఎమ్మెల్యే మద్దతు తమకే ఉందని శివసేన ఎంపీ సంజయ్ రౌత్ అన్నారు. వారంతా ముంబైకు తిరిగి వస్తున్నట్లు తమకు చెప్పినట్లు తెలిపారు. అవిశ్వాస తీర్మాణం జరిగితే కచ్చితంగా గెలుస్తామన్నారు. థాక్రే మళ్లీ అధికారిక నివాసం వర్షకు వస్తారని అన్నారు. మహారాష్ట్రలో ప్రభుత్వం సంక్షోభంలో ఉన్నా శివసేన బలంగా ఉందన్నారు. కొంతమంది ఈడీ భయంతో పార్టీ మారరన్నారు. రెబల్ ఎమ్మెల్యేలు షిండేతో ఎందుకు వెళ్లారో, పార్టీలో ఎందుకు తిరుగుబాటు ఎందుకు వచ్చిందో తరువాత తెలుస్తుందన్నారు. ఫ్లోర్ టెస్ట్ జరిగినప్పుడు ఎవరి బలమెంటో తెలుస్తుందన్నారు.

**బీజేపీ పోస్టర్లు**

అటు దేవేంద్ర ఫడ్నవీస్‌కు అనుకూలంగా మహారాష్ట్రలో పోర్టు పోస్టర్లు వెలిశాయి. ఫడ్నవీస్ ముఖ్యమంత్రి పదవి చేపట్టబోతున్నాడంటూ బీజేపీ కార్యకర్తలు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.

## తెలంగాణలో ఉచితాలకు మంగళం..

హైదరాబాద్, జూన్ 23, :తెలంగాణలో ఉచితాలకు మంగళం పాడుతున్నారు. మిషన్ భగీరథ కింద రాష్ట్రమంతా ఉచితంగా తాగునీళ్లు అందజేస్తున్నామని సీఎం కేసీఆర్ సహా రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు బహిరంగంగా ప్రకటిస్తున్నా ఎక్కడా ఫ్రీగా ఇవ్వడం లేదు. గ్రామాల్లో ఏడాదికి సంబంధించిన నల్లా బిల్లు మొత్తం ఒకేసారి వసూలు చేస్తున్నారు. కొన్నిచోట్ల ప్రతి ఆరు నెలల బిల్లు చెల్లించాలని చెప్తున్నారు. నీటి పన్ను కింద ఈ ఆరు నెలల కాలానికి రూ. 480 చొప్పున వసూలు చేశారు. మిషన్? భగీరథ నీళ్లు ఉచితమే అంటే.. ప్రస్తుతం ప్రభుత్వం నుంచి నయాపైసా రావడం లేదని, నీటి పన్నులు వసూలు చేస్తామని పంచాయతీ కార్యదర్శులు స్పష్టం చేస్తున్నారు. దీనిపై పంచాయతీ రాజ్? శాఖ స్టేట్? అధికారి మాట్లాడుతూ, ప్రభుత్వం నుంచి తమకు అధికారికంగా ఎలాంటి ఆదేశాలు లేవని, ఉచిత నీటిని ఇవ్వలేమని, నీటి పన్నులు వసూలు చేయాల్సిందేనని ఆదేశించామని వెల్లడించారు.గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ఇండ్ల యజమానులపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. దీనిలో భాగంగా పంపిణీ చేసే పింఛన్లలో నీటి పనులు, ఇంటి పన్నులు మినహాయించుకుని మిగిలిన సొమ్ము ఇస్తున్నారు. చాలా గ్రామాల్లో దీనిపై గొడవలకు దిగుతున్నా.. పంచాయతీ కార్యదర్శులు ససేమిరా ఒప్పుకోవడం లేదు. ఒకవేళ పింఛన్లు లేకుంటే.. పంచాయతీకి సంబంధించిన ఏదైనా ధృవీకరణ పత్రాలు ఇచ్చే సమయంలో మొత్తం బకాయిలను ఒకేసారి చెల్లించుకుంటున్నారు. రశీదుల్లోనూ నీటి పన్నులు అంటూ స్పష్టం చేస్తున్నారు.నీటి పన్ను వసూలు చేయొద్దని తమకు ఎలాంటి ఆర్డర్?రాలేదని స్థానిక సంస్థల అధికారులు చెప్తున్నారు. దీనిపై ఓ జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి నుంచి నీటి పన్ను వసూళ్లపై అధికారికంగా ఉత్తర్వులు లేవని, పంచాయతీలకు ఆదాయం లేదని, దీంతో నీటి పన్నులు వసూలు చేస్తున్నామంటున్నారు. నల్లా బిల్లు కట్టకుంటే కనెక్షన్ కట్?చేస్తామని హెచ్చరిస్తున్నారు. మైనర్?పంచాయతీల్లో ప్రతినెలా రూ. 50 నుంచి రూ. 80, మేజర్ పంచాయతీల్లో రూ. 100 నుంచి రూ. 130, మున్సిపాలిటీల్లో రూ. 100 నుంచి రూ. 200 వరకు వాటర్ ట్యాక్స్‌వేస్తున్నారు.

# ఆకాశపు రమేష్ కు నివాళులు అర్పించిన స్నేహ సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు...



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి):ప్రముఖ సమాజ సేవకుడు ఆకాశపు రమేష్ మరణంతో బహుజనులు గొప్ప నాయకుడిని కోల్పోయారన్నారు స్నేహ సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు.ఆకాశపు రమేష్ గత 13 వ తేదీన పరమ పదించిన విషయం విదితమే. గురువారం నిర్వహించిన ఆకాశపు రమేష్ సంస్మరణ సభలో డాక్టర్ కటికల శివ భాగ్యారావు పాల్గొన్నారు. ఈ సందర్బంగా బహుజనులకు రమేష్ చేసిన సేవలను గుర్తుకు చేసుకున్నారు.ఈ సందర్బంగా ఆకాశపు రమేష్ బావగారైన ప్రముఖ అంబేద్కరిస్టు డాక్టర్ జెబి రాజు ను పలువురు పరామర్శించారు. ఈ కార్యక్రమం లో శివ భాగ్యారావు తో పాటు లోక్ జనశక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఇనుగాల భీం రావు,స్నేహ మ్యాక్స్ ప్రెసిడెంట్ ఎస్.రామకృష్ణ, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు అవిలయ్య,అంబేద్కర్ టివి (మాస్టర్ కీ టివి ) డైరెక్టర్ లు ఎన్. వెంకటేశ్వర్లు, కుసుమ భోగరాజులతో పాటు మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## 10 రూపాయలకే భోజన కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్



జగిత్యాల, జూన్ 23 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ బస్ స్టాండ్ సమీపంలో బాలంబిక మిత్ర బృందం ఆధ్వర్యంలో 10 రూపాయలకే భోజన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్ ప్రారంభించినారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ బాలంబిక మిత్రబృందం తీసుకున్న నిర్ణయం చాలా గొప్పది అన్నారు. చాలా రద్దిగల ప్రాంతంలో ఇలాంటి సమయంలో అన్నర్థులకి 10 రూపాయలకే భోజనం అందిస్తున్న బాలంబిక మిత్రబృందనికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగించాలని, ప్రజలు కూడా ఉపయోగించుకోవాలని కోరారు. యువతి యువకులు వీరిని ఆదర్శంగా తీసుకొని ఇలాంటి సేవ కార్యక్రమాలు ఎన్నో చెయ్యాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ నవీన్, సింగరావ్, అహ్మద్, బాలంబిక మిత్రబృంద సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బస్సు డీకొని చుక్కల దుప్పి మృతి



జన్నారం రూరల్, జున్ 23, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కవ్వాల్ అటవీశాఖ పరిది లోని పైడిపేల్లి సమీపంలో రహాదారిపై గురువారం ఆర్టీసి బస్సు డీకోట్టడంతో చుక్కల దుప్పి మృతి చెందింది. ప్రయాణికులు తెలిపిన వివరాల ప్రకారం ఉట్నూర్ నుండి హైదరాబాద్ నేళ్తున్న ఆర్టీసీ బస్సు కు పైడిపేల్లి సమీపంలో అకస్మాత్తుగా జాతీయ రహదారి పై వచ్చిన చుక్కల దుప్పి వేగంగా రోడ్డు దాటుతూ బస్సు అద్దాలకు తగిలి క్రిందపడి మృతి చేందిదని తెలిపారు. ఈ ఘటనపై బస్సు డ్రైవర్ తిరుపతిపై కేసు నమోదు చేసినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు.

## నిరుపేదరాలు కుమ్మరి చంద్రమ్మను ఆదుకోండి

**పీలారం రేషన్ డీలర్ మాణిక్ రెడ్డి**



వికారాబాద్ బ్యూరో జూన్ 23 ప్రజాపాలన : నిరుపేదరాలు కుమ్మరి చంద్రమ్మను ఆర్థికంగా ఆదుకోవాలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కు పీలారం రేషన్ డీలర్ మాణిక్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం వికారాబాద్ మండల పరిధిలోని పీలారం గ్రామంలో మీతో నేను కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కు గ్రామంలోని కుమ్మరి చంద్రమ్మను పరిచయం చేస్తూ ఆమె చేతి విరిగి కుటుంబ పోషణ భారమైందని రేషన్ డీలర్ మాణిక్ రెడ్డి వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే ఆమె చేతిని పరిశీలించి మంచి వైద్య చికిత్స కొరకు నా సహాయ సహకారం ఉంటుందని భరోసా కల్పించారు. ఎమ్మెల్యే నీకు పెన్షన్ వస్తుందా అని ప్రశ్నించారు. నీకు కొడుకులు కూతుళ్ళు ఉన్నారా ? బాగోగులు చూసుకుంటున్నారా అని ఆరా తీశారు. కుమారి చంద్ర మాట్లాడుతూ నా కొడుకు హైదరాబాదులో జీవనోపాధి పొందుతున్నాడు అని తెలిపారు. నేను ఊర్లోనే ఉంటూ కూలినాలి పనులు చేసుకుంటూ నా పొట్ట పోసుకుంటున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. మా ఊరి రేషన్ డీలర్ మాణిక్ రెడ్డి పటేల్ నాకు అడపాదడపా సహకారం అందిస్తున్నారని తెలిపారు.

## జలశక్తిఅభియాన్ ను సందర్శించిన కేంద్ర బృందం



రాయికల్, జూన్ 23 (ప్రజాపాలన ప్రతినిధి): రాయికల్ మండలం బోర్నపల్లి, వడ్డే లింగాపూర్, చింతలూరు, భూపతిపూర్, వడ్డెరకాలనీ (శివాజీనగర్)గ్రామాలఫారెస్ట్ లను జలశక్తిఅభియాన్(నీటిని ఒడిసిపట్టు) కార్యక్రమంలో భాగంగా గురువారంరోజున కేంద్ర బృందం నీటివిలువ, కందకాలు,నర్సరీలు,పల్లె ప్రకృతివనాలు,రోడ్డు పక్కన చెట్లపెంపకం అస్థిరకందకాలు,ఊట కుంటలు,చెక్ డ్యాములు మొదలగు పనులను కేంద్ర బృందం సభ్యులు శ్రీ హస్సన్ రాజుమీనన్, డా. మనీవనన్ పరిశీలించారు. అనంతరం జరుగుతున్న పనులపై వారు సంతృప్తివ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డి.ఎఫ్.ఓ వెంకటేశ్వర్లు, డి.ఆర్.డి.ఓ వినోద్,ఏ.పి.డి శివాజీ నరేష్,ఎం.పి.డీ.వో గంగులసంతోష్ కుమార్,ఫారెస్ట్ అధికారులు,ఇతర అధికారులు,ఈ.జీ.ఎస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారుల్లో గుంతలు పూడ్పించిన మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్



బెల్లంపల్లి జూన్ 23 ప్రజా పాలన ప్రతినిధి: వర్షాకాలం ధృస్ట్యా మెయిన్ రోడ్డు పైన గుంతలు ఉండకూడదని వెంటనే గుంతలను పూడ్చాలని బెల్లంపల్లి మునిసిపల్ కమిషనర్ గోపు గంగాధర్ సిబ్బందికి ఆజ్ఞాపించారు.స్థానిక ఎమ్మెల్యే మరియు మున్సిపల్ చైర్మన్ ఆదేశాల మేరకు గురువారం బెల్లంపల్లి పట్టణంలోని ప్రధాన రహదారుల్లో ఆయన పర్యటించారు, ఈ సందర్భంగా రోడ్ల పైన ఉన్న గుంతలను ఆకస్మిక తనిఖీ చేసి సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. తక్షణమే రోడ్ల పైన ఉన్న గుంతలను గుర్తించి, కన్నాల బస్తి నుండి, రైల్వే స్టేషన్ వరకు ప్రధాన రహదారిపై ఉన్నా గుంతలను సిమెంట్ ఆష్ తో పూడ్పించారు.ఈ కార్యక్రమంలోఏ ఇ సందీప్, మరియు ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ సుధాకర్, తదితర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.ప్రధాన రహదారుల వెంట గుంతలను పూడ్చడంతో పట్టణ ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## భట్టి కృషితోనే గ్రామాలు అభివృద్ధి



మధిర రూరల్ జూన్ 23 ప్రజా పాలన ప్రతినిధి మండలం పరిధిలో గురువారం నాడు స్థానిక ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క కృషితోనే గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని సైదెల్లీపురం గ్రామంలో ఎమ్మెల్యే నిధుల నుండి 15 లక్షల రూపాయలతో నిర్మించబోయే సిమెంట్ రోడ్డు పనులకు ఆ గ్రామ సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎల్పీ లీడర్ మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క సహకారంతోనే గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రతిపక్ష నాయకుడు హెూదాలో మల్లు భట్టి విక్రమార్క అనేక సమస్యలపై అసెంబ్లీలో బయట పోరాటం చేయడం ద్వారానే కొన్ని సమస్యలు పరిష్కారం అవుతున్నాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గోపమ్మ బ్రహ్మారెడ్డి, ధర్మారావు, నరసింహారావు, కృష్ణ, గోపి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్యాం ప్రసాద్ ముఖర్జీ 67 వ వర్ధంతి

**బిజెపి జిల్లా అధ్యక్షుడు కే.శ్రీనివాస్**



ఆసిఫాబాద్ జిల్లా జూన్ 23(ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లా కేంద్రంలో జిల్లా ఉపాధ్యక్షులు ఖాండ్రే విశాల్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ 67వ వర్ధంతి వేడుకలను బిజెపి నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షులు కొత్త పెల్లి శ్రీనివాస్, జిల్లా ఇంచార్జ్ శ్రీకాంత్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని "శ్యాంప్రసాద్ ముఖర్జీ" చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతంత్రం అనంతరం జవహర్ లాల్ నెహ్రూ తన తాత్కాలిక ప్రభుత్వంలో "శ్యాం ప్రసాద్ ముఖర్జీ కి" అవకాశం కల్పించారని అన్నారు.1949లో ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ అతని పాకిస్తాన్ కౌంటర్ లియాకత్ అలీఖాన్ ఢిల్లీ ఒప్పందంపై సంతకం చేయడాన్ని వ్యతిరేకిస్తూ, ఏప్రిల్ 6,1950న, మంత్రి పదవికి రాజీనామా చేశారన్నారు. అక్టోబర్ 21,1951న ఢిల్లీలో భారత జన సంఘ్ ను స్థాపించాడని, గోవుల వదను జమ్ము కాశ్మీర్ కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370ని శ్యాంప్రసాద్ వ్యతిరేకించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొంగ సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షురాలు దిగదేతుల రాధిక, ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఆత్మ రామ్ నాయక్, అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సప్త శ్రీనివాస్, నాయకులు గోపాల్, కిరణ్, తిరుపతి, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## కరాటే రంగంలో శిక్షణ పొందిన విద్యార్థులకు తాండూర్ డిఎస్పి కొరియర్ చేతుల మీదగా బెల్టుల ప్రధానం

తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి :తాండూర్ కరాటే రంగంలో శిక్షణ పొందిన విద్యార్థులకు తాండూర్ డిఎస్పి కొరియర్ బెల్టులను ప్రధానం చేశారు .తాండూర్ విద్యార్థులు బ్లాక్ బెల్టులు అందుకోవడం సంతోషకరమని చెప్పారు. మాస్టర్ మనోహర్ ఆధ్వర్యంలో శిక్షణ పొంది రాష్ట్రస్థాయి జాతీయ స్థాయిలో వివిధ రంగంలో పోటీపడి రావడం ఎంతో గొప్ప విషయమని అన్నారు.కరాటే మనోధైర్యాన్ని పెంచుతుందని ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని ఆరోగ్యంగా ఉంచుతుందని ఆయన అన్నారు ఈ సందర్భంగా వారిని సన్మానించారు బ్లాక్ బెల్టులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో మాస్టర్ మనోహర్ తాండూర్ మాస్టర్ కుశాల్ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ మదర్ ఈవో రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి దేవాలయంలో హుండీ లెక్కింపు



ఎర్రుపాలెం, జూన్23 ప్రజా పాలనప్రతినిధి: తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం జమలాపురం నందు భక్తులు సమర్పించిన కానుకల హుండి లను కే జగన్మోహన్రావు కార్యనిర్వాహణాధికారి ఆధ్వర్యంలో లెక్కించగా 92 రోజులకు కాలము కు గాను 52,76,295 రూపాయల ఆదాయం వచ్చింది. దీనిలోని విదేశీ కరెన్సీ 3399 డాలర్లు వచ్చినట్లు దేవాలయ శాఖ పరిశీలకులు ఆర్ సమత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఫౌండర్ ట్రస్టీ ఉప్పు కృష్ణమోహన్ శర్మ , సూపర్డెంటెన్ బుర్రి శ్రీనివాస్, ఆలయ ప్రధానార్చకులు శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ జీ విజయకుమారి సిబ్బంది మరియు శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## చేపల కోసం చెరువు కు గండిపెట్టిన కాంట్రాక్టర్..





పాలేరు జూన్ 23 ప్రజాపాలన ప్రతినిధి :చేపల వేట కోసం చెరువు కు గండి పెట్టిన ఘటన మండలం లో చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. నేలకొండపల్లి మండలం లోని ఆరెగూడెం లోని చెరువు కు చేపల వేట కోసం బుధవారం అర్ధరాత్రి కాంట్రాక్టర్ చెరువు కు గండి పెట్టారు. గమనించిన గ్రామస్తులు గురువారం సర్పంచ్ దొనకొండ రామకృష్ణ ఆధ్వర్యంలో గ్రామస్తులు చెరువు వద్దకు చేరుకున్నారు. చెరువు అలుగు కు గండి పెట్టి నీటిని బయటకు తరలించారు. చెరువు కు అక్రమంగా గండి పెట్టిన విషయం పై నేలకొండపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు ఘటనా స్థలం కు చేరుకున్నారు. రైతులు విషయం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ పై తగిన చర్యలు తీసుకోవాలని ఆందోళనకు దిగారు దీంతో పోలీసులు సదరు కాంట్రాక్టర్ తో చెరువు గండిని పూడ్చే పనులు చేయించారు. కాగా చెరువు ఆయుకట్టు రైతుల ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.




"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేడ్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ | Rs 5000/- |
| 13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, | Rs 5000/- |
| 14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ | Rs 2000/- |
| 15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ | Rs 2000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన
సంపాదకీయం
శుక్రవారం 24, జూన్ 2022

# బోధిసత్వమే మన వారసత్వం

మొన్నీమధ్య మన గౌరవ కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఒక పుస్తకావిష్కరణ సభ సభలో పాల్గొన్నారు. ఆయన ఆవిష్కరించిన పుస్తకం పేరు 'మహారాణ: సహస్ర వర్ష్ కా ధర్మయుద్ధ్'. సహజంగానే ఈ పుస్తకం మన చరిత్రవైపు, మన పూర్వ చక్రవర్తుల ప్రతాపాల వైపు, మన గత పాలకుల వైభవోపేత కాలం వైపు మనల్ని డ్రైవ్ చేస్తుంది. పుస్తకాన్ని ఆవిష్కరించిన తర్వాత వారు తమ జ్ఞానాన్ని కూడా ఆవిష్కరించే ప్రయత్నం చేశారు. మన చరిత్రకారులు మొగలుల గురించే ప్రాధాన్యతనిచ్చి రాశారు గానీ మన నిజమైన చరిత్రను తక్కువే చేశారన్నది ఆయన వాదన. పాండ్యులు, చోళులు, మౌర్యులు, గుప్తులు మొదలైన ఎందరినో మరుగుపరచి, మన చరిత్రకారులు మొగల్ చక్రవర్తులకు మొదటి పీట వేశారన్నది ఆయన అభియోగం. అంతటితో ఆగలేదు. 'వారు (ఆయన దృష్టిలో ఉన్న చరిత్రకారులు) చేయాలనుకున్నది చేశారు. కానీ మమ్మల్ని ఎవ్వరాపగలరు?' అని అమితోత్సాహంతో అన్నారు. చరిత్ర ప్రభుత్వాల ఇష్టాయిష్టాల మీద కాదు వాస్తవాల మీద లిఖించబడుతుందని కూడా వ్యాఖ్యానించారు. మంత్రిగారి మాటల్లో తప్పేముంది? మన చరిత్రను మనం మరువరాదు. కానీ పాలకుల అభీష్టాల మీద చరిత్ర రాయబడదని ఆయన అన్న మాట నడుస్తున్న చరిత్రకు ఎంతవరకు అన్వయించుకోవచ్చు? నేడు చరిత్ర పుస్తకాలను మారుస్తున్నారు, మసీదుల కింద పురాతన కట్టడాల కింద తమకు కావలసిన చరిత్రను తవ్వడానికి బుల్‌డోజర్లు సిద్ధం చేస్తున్నారు. మరి పాలకులు తలుచుకున్నదే చరిత్ర అని నిరూపించడానికే కదా ఈ ప్రయత్నాలు?గౌరవ మంత్రివర్యులు ఇంకొన్ని చారిత్రక వివరాలు చెప్పారు. పాండ్యులు, చోళులు, పల్లవులు, అహోంలు, శాతవాహనులు ఎన్నేసి సంవత్సరాలు పరిపాలించారో సెలవిచ్చారు. ఇది మనమంతా చదువుకున్న చరిత్రే. కొశాంబి నుంచి నెహ్రూ నుంచి రొమిల్లా థాపర్, బిపిన్ చంద్ర దాకా అందరూ రాసిన చరిత్రే. ఎవరూ ఎవరినీ తక్కువ చేయలేదు. అన్నింటి కంటే ఆయన చెప్పిన మాట ఒకటి ఆశ్చర్యానికి గురిచేసింది. అదేమంటే చాలా దశాబ్దాల తర్వాత మన సంస్కృతిని ప్రపంచం ఆమోదించే రోజులొచ్చాయట. మన దేశంలో సాగుతున్న ద్వేష ప్రచారం వల్ల మనం ప్రపంచం ముందు ఎంత సిగ్గుతో తలదించుకోవలసిన సందర్భాలు ఇటీవల ఎన్ని వచ్చాయో మనకు తెలియదా? మంత్రిగారు, ఆయన పాలక అనుయాయులు ఏ చరిత్ర గురించి మాట్లాడుతున్నారో మరి. సరే ఆ చరిత్రే చూద్దాం. ఇక్కడ మంత్రి గారు గుర్తుంచుకున్నది మహారాజులను, చక్రవర్తులను, వారు యుద్ధనీతితో సాధించిన స్థాపించిన సామ్రాజ్యాలనే. ఏ యుద్ధం ఎందుకు జరిగెను, ఏ రాజ్యం ఎన్నాళ్లుంది? ఇది కాదు చరిత్ర అంటే అని మన మహాకవి చెప్పిన మాటలు గుర్తుకొస్తున్నాయి. రణరక్త ప్రవాహసిక్తమైన నరజాతి చరిత్ర అంత మహోజ్వలమైనదేం కాదు. కానీ ప్రపంచాన్ని యుద్ధాల నుంచి, మనుషుల్ని స్వార్థాల నుంచి విముక్తి చేసే మహోన్నత శాంతి ప్రదాత పుట్టిన పుణ్య భూమి మనది. గౌతమముని బోధించిన శాంతి మంత్రమే లోకానికి ఎప్పటికైనా శిరోధార్యం. అందుకే పాలకులు అశోకుడి కాలం దాకా వెళ్ళి అక్కడి నుంచి తవ్వకాలు మొదలు పెడితే ప్రపంచం నిజంగా మెచ్చుకునే చరిత్రను మనం వెలికితీసినవారమవుతాం. దైవం పేరుతో, కులం పేరుతో, స్వర్గ నరకాల పేరుతో, అంధవిశ్వాసాల ఆధిపత్యాల పేరుతో, రాజ్య విస్తరణకై నడిచిన యుద్ధనీతి పేరుతో సాగిన చరిత్ర కూడా చరిత్రే కావచ్చు, అది గొప్పది మాత్రం కాదు. గొప్పదైన అసలు చరిత్ర వేరే వుంది. అదే గౌతమ బుద్ధ చరిత్ర. వేల సంవత్సరాలు మనుషుల్ని దోచుకున్న అన్ని రకాల మానవ ప్రతికూల అంశాల మీద ఆయన కేవలం జ్ఞానం, శీలం, ధర్మం, జాలి, కరుణ, దయ, సత్ప్రవర్తన, సమాధి మొదలైన మౌలిక ఆయుధాలతో యుద్ధం చేసి గెలుపు సాధించాడు. అస్త్రం పట్టని, నెత్తురు కారని ధర్మ యుద్ధం అది. కపిలవస్తు పురంలో పుట్టిన ఆ మహాశాస్త బర్మా, టిబెట్, శ్రీలంక, చైనా, జపాన్... ఇలా మొత్తం ఆసియా ఖండానికే వెలుగు చూపించిన అఖండ బౌద్ధ జ్యోతిగా అవతరించాడు. కానీ ఆ శాంతి జ్యోతిని భరత ఖండంలో చీకటి ఆక్రమించింది. తవ్వి తీయాల్సిన అసలు చరిత్ర ఇది. మంత్రి వర్యులు పేర్కొన్న సమస్త సామ్రాజ్యాలకు, వాటి అధినేతలకు పూర్వమే బోధిసత్వుడు ఈ భూమ్మీద కాలు మోపాడు. మరి ఆయన నామ రూపాలు లేకుండా కుటిలయత్నం చేసిన చరిత్ర ఒకటి ఉంది ఇక్కడ. దాన్ని కదా తిరిగి తోడాలి? కులం పునాదిగా నిర్మితమైన సకల ఆధిపత్య సంస్కృతులు ఏ ప్రపంచానికీ ఏ దారినీ చూపలేదు. పైగా ఆ కారణంగానే ఈ దేశం అనైక్యతకు ఆలవాలమై ఎన్నో బయటి శక్తుల దురాక్రమణకు గురైంది. ఇదే విషయమై పి. లక్ష్మీనరసు 'ద ఎసెన్స్ ఆఫ్ బుద్ధ' అనే గ్రంథంలో ఇలా రాశారు: 'భారతదేశ ప్రజానీకాన్ని అసంఖ్యాకమైన భాగాలుగా (కులాలుగా) విభజించటం పెద్ద శాపమైంది. అత్యధిక కులాలను రాజకీయ జీవితం నుంచి మినహాయించటంతో సమిష్టి ప్రయోజనం, సంఘటిత శక్తి అనే భావాలకు దాదాపు స్థానం లేకుండా పోయింది. నిజమైన అర్థంలో దేశాభిమానం అనే భావన కులం ఊబిలో కూరుకుపోయిన హిందూ సమాజానికి లేదు. కోట్లమందికి నివాసమైన సువిశాల భారత ఉపఖండం శతాబ్దాల తరబడి దురాక్రమణదారులకు దాసోహమవుతూ వచ్చింది.' ఇదీ చరిత్ర. అలెగ్జాండరు మొదలుకొని, గ్రీకులు, శ్వేతయానులు, హూణులు, అరబ్బులు, ఆఫ్ఘనులు, మంగోలుల నుంచి పోర్చుగీస్, ఫ్రెంచి, బ్రిటిష్ ఇలా నిరంతర పరాధీనతలో భారతదేశం మగ్గడానికి కారణం కులమే. దీన్నే వ్యతిరేకించాడు బుద్ధుడు. బాహ్య శక్తులను ఆశ్రయించకుండా, మీ విముక్తిని మీరే సాధించుకోండని మానవ ధర్మ మార్గాన్వేషి బుద్ధుడు బోధించాడు. లోకమంతా తనను ఎంత కీర్తించినా తనను మానవుడిగానే భావించాడు. తాను పగటిని పగలే అని, రాత్రిని రాత్రే అని అంటానన్నాడు. అంటే సత్యాన్ని సత్యంగా అసత్యాన్ని అసత్యంగానే ఆయన చూశాడు, చెప్పాడు. మానవ దుఃఖ నివారణకు అష్టాంగ మార్గాలు బోధించాడు, ఆర్య సత్యాలు వివరించాడు. అదే ఈ దేశంలో రెండున్నర వేల సంవత్సరాల నాడు జరిగిన అసలు విప్లవం. అది ఇతరులకు మహోపదేశం అయ్యింది, కానీ ఏ కులం పునాది మీద పెత్తనాన్ని శతాబ్దాలుగా సాగించారో వారికి అవరోధంగా మారింది. లక్ష్మీనరసు అదే గ్రంథంలో దీని గురించి చాలా వివరంగా చెప్పారు. పంచమ వేదం అయిన భారతం ఏ బ్రాహ్మణాధిక్యత కోసం అవసరమైంది? గీత ఏ కులవ్యవస్థ స్థిరీకరణకు ఉద్దేశించింది? అన్నవి చర్చించారు. అందుకే బౌద్ధ ఆరామాల మీద దాడులు కొనసాగాయి ఆనాడు. క్రీ.పూ. రెండో శతాబ్దంలో పుష్యమిత్రుడు ఎన్నో సంఘారామాలను ధ్వంసం చేసి, బౌద్ధ భిక్షువులను హతమార్చినట్టు చరిత్ర చెప్తోంది. కనిష్కుని తర్వాత వందేళ్లకు శ్రావస్థి రాజైన విక్రమాదిత్యుడు, శైవుడైన మిహిరకులుడు లెక్కలేనంతమంది బౌద్ధ భిక్షువులను చంపించినట్టు తెలుస్తోంది. బౌద్ధానికి వ్యతిరేకంగా ఇతిహాసాలు వెలిసాయి, గీతోపదేశాలు సాగాయి, పురాణాలు పుట్టాయి. ఇతర మతాలు ఎంతో రక్తాన్ని చిందించటం ద్వారా తమ వ్యాప్తికి పునాదులు వేసుకున్నాయి. కానీ ఒక్క నెత్తురు చుక్క కూడా రాలకుండా హింస లేకుండా వ్యాపించిన మానవ మహా ధర్మం బౌద్ధం.ఇతర ప్రపంచానికి మనం గొప్పగా చెప్పుకోవలసినదేమైనా ఉంటే అది బౌద్ధమే. అందుకే భూమి పొరల్లో బుద్ధుణ్ణి సమాధి చేసిన చరిత్ర ఆరాలు తీయాలిప్పుడు. ఇటీవల ఒక బుద్ధిస్టు మన రెండు తెలుగు రాష్ట్రాల్లో దాదాపు 300 గుడుల కింద బౌద్ధారామాలున్నాయని, 'అయ్యా, పనిలో పని వాటిని కూడా తవ్వి తీయండ'ని ఒక వీడియోను పోస్టు చేశారు. మాననీయ మంత్రివర్యులు మనదేశ పురా వైభవాన్ని చాటే బుద్ధ చరిత్రను తవ్వి తీయించే పని చేపడితే మంచిది. బోధిసత్వమే మన వారసత్వం. అదే మనం ప్రపంచం ముందు గొప్పగా చెప్పుకోతగ్గ మహోజ్వల చరిత్ర.

# ఆదివాసీ మహిళ, ఆ ఎంపికే కొంత ఘనత!



ఎన్ని విషయాలు తెలిస్తే అన్ని సందేహాలు. ఎంత ఆలోచన ఉంటే అంత శంక. ఫలితం.. మనశ్శాంతి ఉండదు. ఎంతో కొంత మంచి ఉన్నా సంతోషించే మనసు ఉండదు. దేవుడా, ఈ వివేచనా భారాన్ని మోయలేము, ఇంత అమాయకత్వమో అజ్ఞానమో ప్రసాదించు తండ్రీ అని మొరపెట్టుకోవాలనిపిస్తుంది. లేకపోతే ఏమిటి, ఒక ఆదివాసీ, పైగా మహిళా ఆదివాసీ భారతదేశ రాష్ట్రపతి కాబోతుండగా, ఆ పరిణామంలోని ప్రగతిశీలతకు ముగ్ధులము కాకుండా, ఎందుకు ప్రశ్నార్థకాలు?నిజమే కదా, పూర్తి భిన్నత్వంలో, కీకారణ్యాలలో, వేరు సంస్కృతితో, ప్రాకృతిక జీవనాధారాలతో బతుకుతూ చదువుకున్నవారమని, అధికులమని అనుకునే నాగరికుల చేతిలో దోపిడిని, వ్యవస్థల ఉక్కుపాదపు హింసను అనుభవించే ఆదివాసీ సమాజాల నుంచి ఒక వ్యక్తి, రైసినాహిల్స్‌కి ఆరోహణ చేస్తున్నప్పుడు, అందులో ఒక కవితా న్యాయం ఉంది కదా? నిజమైన సాధికారత లేకపోవచ్చు, ఉత్సవ విగ్రహమే కావచ్చు, కానీ, ప్రతీకలకు కూడా ఏదో ప్రయోజనం ఉంటుంది కదా?కాబట్టి, ద్రౌపది ముర్ము అభ్యర్థిత్వాన్ని, ఆ తరువాత సంక్రమించే రాష్ట్రపతిత్వాన్ని మొదట ఆహ్వానిద్దాం. ఈ హడావుడి అంతా ముగిశాక, ప్రస్తుత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ లాగే ఆమె కూడా నిశ్శబ్దంగా, నిరాడంబరంగా, అనామకంగా తన విధులు నిర్వహిస్తూ, అయిదేళ్ల తరువాత నిష్క్రమిస్తారు.జనతాపార్టీ అనే 1970ల నాటి ప్రయోగంలో తమ పూర్వీకులు జనసంఘీయులు ఉన్నారు కాబట్టి, రాష్ట్రపతిగా నీలం సంజీవరెడ్డి ఎంపికలో బిజెపి భాగస్వామ్యం కూడా ఉన్నదనవచ్చు. కానీ, తామే నిర్ణాయకంగా ఉన్న కూటమిలో, తమ మాటే చెల్లుబాటయ్యే బిజెపి చేసిన రాష్ట్రపతి అభ్యర్థి ఎంపికల్లో ద్రౌపది ముర్ముది మూడోది. మొదటిది అబ్దుల్ కలామ్‌ది. శాస్త్ర సాంకేతిక రంగంలో ఉన్న వ్యక్తిని రాష్ట్రపతిని చేయడం మొదటిసారి కానీ, ముస్లిమ్‌ను రాష్ట్రపతి చేయడం కాంగ్రెస్ అంతకు మునుపే రెండుమార్లు చేసింది. పూర్తి కాలం పాలించిన కాంగ్రెసేతర ప్రభుత్వం హయాంలో, అందులోనూ 'హిందూత్వ' రాజకీయపక్షం హయాంలో ముస్లిమ్ రాష్ట్రపతి కావడం మాత్రం విశేషమే. 2017లో దళితుడిని రాష్ట్రపతి చేయడం కూడా విశేషమే అయినప్పటికీ, అదే ప్రథమం కాదు. 1990 దశకం ద్వితీయార్థంలో కాంగ్రెస్, మధ్యేవాద పార్టీల కూటమి అధికారంలో ఉన్న కాలంలో కెఆర్ నారాయణన్ రాష్ట్రపతి అయ్యారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న యుపిఎ కాలంలో ప్రతిభాపాటిల్ రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. మొదటి మహిళా రాష్ట్రపతి ఆమే. ప్రస్తుతం బిజెపి ఆధ్వర్యంలోని ఎన్‌డిఎ మహిళా అభ్యర్థిని ఎంపిక చేసినప్పటికీ, ద్రౌపది ముర్ము విశిష్టత ఆమె ఆదివాసీ నేపథ్యమే. ఈ ఘనతను భారతీయ జనతాపార్టీకి, దాని మిత్రపక్షాలకు ఇవ్వవలసిందే. మహిళా ఓట్లు ఆదివాసీ ఓట్ల మీద గురిపెట్టి బిజెపి ఈ ఎంపిక చేసిందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి కానీ, అందులో తప్పుపట్టవలసింది ఏముంది? వివిధ సామాజిక శ్రేణులలో తమ ప్రాబల్యం పెంచుకోవడానికే కదా, వారికి రాజకీయాల్లో, అధికారంలో ప్రాతినిధ్యాన్ని, భాగస్వామ్యాన్ని కల్పిస్తారు? అయితే, భారతీయ జనతాపార్టీ కేవలం ఓట్ల కోసమే ఆదివాసీ మహిళకు ఈ గౌరవం ఇస్తున్నదనుకోలేము. హైందవ సమాజ ఛత్రం కిందికి ఆదివాసులను సమీకృతం చేయడానికి వారు దశాబ్దాలుగా చేస్తున్న ప్రయత్నంలో ఇది కూడా ఒక భాగం. 'హిందూత్వ' రాజసూయంలో ఇదొక ముందడుగు. వివిధ సామాజిక అస్తిత్వాలకు చెందిన వారిని అత్యున్నత స్థానంలో ప్రతిష్ఠించడం ద్వారా ఆయా శ్రేణులను ఆకట్టుకోవడానికి గత నాలుగు దశాబ్దాల నుంచి పాలకపక్షాలు ప్రయత్నిస్తూ వచ్చాయి. అన్ని సార్లూ ఆకట్టుకోవడానికే కాదు, కొన్ని మార్లు ప్రతికూల విధానాలను సమతుల్యం చేయడానికి కూడా ఎంపికలు జరిగాయి. 1980 దశకం మొదట్లో సిక్కుల నుంచి మిలిటెంట్ పోరాటాలు ఎదురైనప్పుడు, అణచివేతను కానీ, పరిష్కార ప్రయత్నాలను కానీ సానుకూలంగా ప్రభావితం చేయడం కోసమని దూరదృష్టితో ఇందిరాగాంధీ జ్ఞానీ జైల్‌సింగ్‌ను రాష్ట్రపతి చేశారు. శ్రీలంక తమిళుల పోరాటంలో తాను కల్పించుకోవాలని భావిస్తున్న కాలంలోనే, రాజీవ్ గాంధీ తమిళుడైన ఆర్. వెంకట్రామన్‌ను రాష్ట్రపతి చేశారు. భారతదేశాన్ని అణ్వస్త్రదేశంగా లోకానికి చాటడానికి ఉత్సాహపడుతున్న కాలంలో అబ్దుల్ కలామ్ రాష్ట్రపతి అభ్యర్థి అయ్యారు. 'మంచి ముస్లిమ్' విషయంలో తమకు వ్యతిరేకత ఉండదని చెప్పడానికి కూడా వాజపేయి ప్రభుత్వానికి ఆ ఎంపిక ఉపయోగపడింది. ఉపరాష్ట్రపతి అభ్యర్థి కోసం 'మరో మంచి ముస్లిమ్' కోసం గాలింపు జరుగుతున్నదంటున్నారు కానీ, వాజపేయి కాలంలో ఉన్న కొన్ని సంస్కారాలకు ఇప్పుడు ఏమంత చెల్లుబాటు లేదు. చూడాలి, ఎవరవుతారో ఉపరాష్ట్రపతి అభ్యర్థి! తరువాత తరువాత రాష్ట్రపతులంటే రబ్బరుస్టాంపులన్న పేరుపడింది కానీ, మొదట్లో, రాష్ట్రపతి, ప్రధాని ఇద్దరూ దేశం స్వభావానికి మచ్చుతునకలుగా ఉండాలని అనుకునేవారు. బాబూ రాజేంద్రప్రసాద్ రాష్ట్రపతి కావడం మొదటిసారీ, రెండోసారీ కూడా నెహ్రూకు ఇష్టం లేదు. చక్రవర్తుల రాజగోపాలాచారి ప్రథమ రాష్ట్రపతి కావాలని నెహ్రూకు ఉండేది. రాజాజీ రాజకీయంగా మితవాదే అయినా, సామాజికంగా ఉదారవాది. సామరస్య సహజీవనం వంటి విషయాల్లో నెహ్రూకు ఆయనకు అభిప్రాయాల సామ్యం ఉండేది. రాజేంద్రప్రసాద్ సామాజికంగా కూడా సంప్రదాయవాది. మహిళలకు రక్షణలు, హక్కులు కల్పించే హిందూ కోడ్ బిల్లు విషయంలో నెహ్రూ, రాజేంద్రప్రసాద్ అభిప్రాయాలు పూర్తి భిన్నమైనవి. సర్దార్ పటేల్ రాజేంద్రప్రసాద్ వైపు ఉన్నారు. ఆ రాజకీయ ఘర్షణలో నెహ్రూ గెలవలేకపోయాడు. అంతే కాదు, ఆ తరువాత జరిగిన కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలో కూడా నెహ్రూ సమర్థించిన ఆచార్య కృపలానీ ఓడిపోయి, పటేల్ పక్షీయుడైన పురుషోత్తమ్ దాస్ టాండన్ గెలిచారు. రాజేంద్ర ప్రసాద్ మలి ఎంపిక కూడా నెహ్రూకు ఇష్టం లేదు. ఉపరాష్ట్రపతిగా ఉన్న రాధాకృష్ణన్ రాష్ట్రపతి కావాలని నెహ్రూ ఆశించారు. ఆ సమయానికి పటేల్ భౌతికంగా లేకపోయినా, పార్టీ అభిమతం రాజేంద్రప్రసాద్‌కు అనుకూలంగా ఉండడంతో, నెహ్రూ ఒప్పుకోక తప్పలేదు. ప్రధానమంత్రి అభీష్టానికి భిన్నంగా వ్యవహరించగలిగే శక్తి, చొరవ నాడు కాంగ్రెస్ పార్టీలో ఉండేవి. రాజేంద్రప్రసాద్ రెండు విడతల రాష్ట్రపతిత్వం 1962లో ముగిశాక, నెహ్రూ ఇష్టుడిగా రాష్ట్రపతి భవన్ ప్రవేశించిన రాధాకృష్ణన్ చైనా యుద్ధం తరువాత ప్రభుత్వానికి ముచ్చెమటలు పట్టించి, కృష్ణమీనన్ రాజీనామా చేసేట్టు చేశారు. వి.వి. గిరి రాష్ట్రపతి కావడం దేశరాజకీయాలలో ఆసక్తికరమైన ఘట్టం. కాంగ్రెస్‌లో అంతర్గత పోరాటానికి రాష్ట్రపతి ఎన్నికను ఆలంబన చేసుకున్నారు ఇందిరాగాంధీ. అంతరాత్మ ప్రబోధం పేరుతో, అధికారిక అభ్యర్థికి వ్యతిరేకంగా ఓటు చేయమని పిలుపివ్వడం, వి.వి.గిరి గెలవడం కాంగ్రెస్‌లో ఇందిర స్థానాన్ని దృఢపరచిన పరిణామం. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న వ్యక్తిగా, కార్మికోద్యమ నాయకుడిగా వి.వి. గిరి ప్రతిష్ఠాత్మక వ్యక్తే అయినప్పటికీ, ప్రత్యేకతను వ్యక్తంచేసే సంఘటనలేవీ ఆయన హయాంలో జరగలేదు. కేంద్ర కేబినెట్ తీర్మానం లేకుండానే, ఇందిర పంపిన ఎమర్జెన్సీ విధింపు ఆదేశం మీద సంతకం చేసిన రాష్ట్రపతిగా ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ చరిత్రలో నిలిచిపోతారు. కాంగ్రెస్ అనుకూలతను ఎక్కడా దాచుకోకుండా వ్యవహరించారని ఆర్. వెంకట్రామన్‌కు పేరు వచ్చింది. మచ్చలేకుండా విజ్ఞతతో వ్యవహరించిన రాష్ట్రపతిగా కె.ఆర్. నారాయణన్‌ను చెబుతారు. చివరకు అబ్దుల్ కలామ్ కూడా 2004 ఎన్నికలకు ముందు ఆపద్ధర్మ ప్రభుత్వాన్ని తాను నడుపుతాని, ప్రత్యేక అధికారాలిమ్మని వాజపేయిని వేధించాడంటారు. అధికార మార్పిడి సందర్భాలలో, మిశ్రమప్రభుత్వాల కప్పల తక్కెడ సన్నివేశాలలో రాష్ట్రపతులు క్రియాశీలంగా ఉండడానికి, తమ విచక్షణలను ఉపయోగించే అవకాశం వస్తుంటుంది. కానీ, బలమైన ప్రభుత్వాలు ఉన్న సందర్భాలలో వారు చేయగలిగేది ఏమీ ఉండదు. విదేశాలకు వెళ్లాలంటే కూడా ప్రధానమంత్రి అనుమతి ఇవ్వాలి. రామనాథ్ కోవింద్, వెంకయ్యనాయుడు గత రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతులతో పోలిస్తే తక్కువ విదేశీపర్యటనలు చేశారు. అవి కూడా ముప్పాతిక వంతు చిన్నాచితకా దేశాలకే. ప్రపంచానికి భారత ముఖంగా ప్రధాని ఒక్కరే తెలియాలనుకుంటే, ఇట్లాగే ఉంటుంది. గతంలో జైల్ సింగ్, వెంకట్రామన్ తాము ప్రాతినిధ్యం వహించే అస్తిత్వ శ్రేణులకు తమ ప్రభుత్వాల నుంచే సమస్యలు వచ్చినప్పుడు, ఆ సంక్లిష్ట సందర్భాలను ఎట్లా అధిగమించారో తెలియదు. స్వర్ణదేవాలయం ప్రాంగణం ముందు భక్తుల పాదరక్షలు శుద్ధి చేసే శిక్షను రాష్ట్రపతిగానే అనుభవించారు జైల్ సింగ్. మరి దేశంలోని అణగారిన వర్గాలకు ఎదురవుతున్న అత్యాచారాలను, అణచివేతను, వివక్షను ఆయా శ్రేణులకు చెందిన ప్రథమపౌరులు నిరసించడమో, కనీసం బాధపడడమో చేయాలి కదా? గత అయిదేళ్ల కాలంలో రామ్‌నాథ్ కోవింద్ దళితులతో సహా వివిధ బాధిత వర్గాల విషయంలో సహానుభూతి వ్యక్తం చేశారా? రేపు ద్రౌపది ముర్ము చేస్తారా? ఆదివాసీలు తమ మనుగడకే ముప్పు వచ్చిన సమయంలో కూడా ఈ దేశ వనరులను కాపాడడానికి ప్రయత్నిస్తున్నారు. గొంతెత్తినందుకు నిర్బంధంలో పడుతున్నారు. వారి తరఫున మాట్లాడినవారు కూడా అన్యాయంగా జైళ్లలో మగ్గుతున్నారు. ఏదో దేవాలయంలో చీపురు పట్టి ఊడుస్తున్న ద్రౌపది ఫోటో ఒకటి బుధవారం నాడు సామాజిక మాధ్యమాలలో కనిపించింది. శ్రమగౌరవాన్ని సూచించే ఆమె నిరాడంబరత వాంఛనీయమే! కానీ రాజ్యాంగ విలువలపై ఎంత దుమ్ము పేరుకుపోయిందో కూడా రేపు చూడగలగాలి!ముందే చెప్పినట్టు, ద్రౌపది ఏమీ చేయలేకపోయినా, చేయకపోయినా కూడా, ఆదివాసీ మహిళ ఈ దేశ రాష్ట్రపతి కావడం దానంతట అదే కొంత గొప్ప!

# కొత్త నిర్వచనం

నేను కాషాయ దేశ భక్తను..
కర్కశ దేశ భక్తను..
నాలోని దేశభక్తి
హింసను ప్రేమిస్తుంది
ధ్వంసను ప్రేరేపిస్తుంది!
నా దేశభక్తి నిరూపించుకోవాలంటే
కత్తి మొనకు విద్వేషం పూనాల్సిందే!
దేశంనిండా ఒకే ఒక మతం కోసం
లౌకికవాదాన్ని తెగ నరకాల్సిందే..

ఇక్కడ ఎవరికీ ఏ హక్కులూ లేవు
మీ నీడలో మీరు నిలబడి
ప్రశ్నిద్దామని అనుకుంటున్నారేమో..
మీ కాళ్ల కింద బుల్డోజరు తొండాలు లేచి
మీ ఉనికిని నిరంకుశకంగా కూల్చేగలదు..
రేపటి ప్రశ్నను.. భ్రూణహత్య చేసి
మీ నిదురలోకి పీడ కలల
విష వాయువులు నింపి
శాశ్వత సమాధి కట్టే దేశభక్తి నాది!

నేను పరమ దేశ భక్తను
పేదరికానికిజి
అమెరికా అధ్యక్ష యాత్రికుల
మధ్య గోడ కట్టి..
నిరుపేదల ఆకలి వాకిట్లో
ఉరితాళ్ళు పంచుతాను..
నేనే చావునొప్పి తెలియకుండా
లాలిత్యంగా చంపుతూ.. వెర్రిగా
నవ్వుకుంటాను..

దళితులు ముస్లింలు
హేతువాదులు బౌద్ధులు అర్బన్ నక్సలు
వీళ్లంతా..దేశ ద్రోహులు
గోమూత్రం పవిత్రమైనదంటే
సైన్సు వెదుకుతారు
యూనివర్సిటీల్లో భూత వైద్యం అంటే
పరాచకమాడతారుజి
సంజీవని మొక్క కోసం పరిశోధన అంటే
కోట్లు మింగడానికే అంటారు
వీళ్ళు దేశ ప్రగతి విరోధులు
నాదేశ భక్తి నిరూపించడం కోసం



వీళ్ళను నిరోధించడమే నా కర్తవ్యం
దేశం గుండెల మీద బుల్డోజరుని
నిలబెట్టి...
రాజ్యాంగాన్ని కూల్చేయమే
ఇప్పుడు పరమ ధర్మం!

– రత్నాజీ నేలపూరి

# ఒలంపిక్ డే రన్ ను ప్రారంభించిన మేయర్ సునీల్ రావు కలెక్టర్ కర్ణన్



కరీంనగర్ జూన్ 23 ప్రజాపాలన ప్రతినిధి : నగరపాలక సంస్థ క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రోత్సహిస్తుందని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్లో ప్రపంచ ఒలంపిక్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం రోజు స్థానిక అంబేద్కర్ స్టేడియంలో జరిగిన ఒలంపిక్ డే రన్ కార్యక్రమంలో లో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, కలెక్టర్ ఆర్ వి కర్ణన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లా క్రీడా శాఖ మరియు క్రీడా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఒలంపిక్ డే రన్నింగ్ ను కలెక్టర్ ఆర్ వి కర్ణన్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ఒలంపిక్ క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. క్రీడలను ప్రోత్సహిస్తూ జాతీయ అంతర్జాతీయ ఒలింపిక్ క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు కు నైపుణ్యత కలిగిన క్రీడాకారులను తయారు చేసేందుకు కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగా గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి విధంగా పల్లెలు పట్టణాల్లో తెలంగాణ క్రీడా మైదానాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల ప్రకారం నగరపాలక సంస్థ పరిధిలో ప్రతి డివిజన్ కు 3 నుండి 5 చొప్పున క్రీడా మైదానాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే పలు డివిజన్లలో క్రీడా మైదానాల ను ఏర్పాటు చేసి ప్రారంభించామన్నారు. కరీంనగర్ నగరాన్ని ఆరోగ్యవంతమైన నగరంగా తీర్చిదిద్దేందుకు నగరపాలక సంస్థ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా నగరంలో వాకింగ్ ట్రాక్ లు, ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. నగర వ్యాప్తంగా ఇప్పటికే 35 లోనే ఏర్పాటు చేయడంతో పాటు పలుచోట్ల వాకింగ్ ట్రాక్ నిర్మాణాలను కూడా పూర్తి చేశామన్నారు. మరో 30 ఓపెన్ జిమ్ లకు టెండర్ల ప్రక్రియను కూడా పూర్తి చేసి ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నగరపాలక సంస్థ ద్వారా స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు అంబేద్కర్ స్టేడియం 16 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. డే నైట్ కూడా క్రీడలు ఆడే విధంగా స్టేడియంను ఆధునీకరించి చి కావలసిన వసతి సౌకర్యాలను కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. స్మార్ట్ సిటీ లో లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి చేసి ఇ ప్రారంభించేందుకు సిద్ధం చేశామన్నారు. వివిధ క్రీడలకు సంబంధించి క్రీడా కోర్టులను అభివృద్ధి చేయడంతోపాటు ఇండోర్ స్టేడియం ను ఆధునీకరించి ఏమన్నారు. అంతేకాకుండా మంత్రి గంగుల కమలాకర్, ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ వినోద్ కుమార్ ల సహకారంతో త్వరలోనే మరో స్టేడియం నిర్మాణం చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. మంత్రి గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో స్టేడియం కు సంబంధించి స్థల పరిశీలన కూడా చేశామన్నారు. నగరపాలక సంస్థ క్రీడలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రతి సంవత్సరం సమ్మర్ క్యాంప్ పేరిట 28 క్రీడాంశాల్లో బాల బాలికలకు శిక్షణ తరగతులు కూడా నిర్వహించినట్లు తెలిపారు. అంతే కాకుండా రాబోయే రోజుల్లో నగర పాలక సంస్థలో ప్రత్యేక క్రీడా విభాగం ఏర్పాటు చేసి వివిధ క్రీడల్లో ప్రతిభ చూపే క్రీడాకారులను తయారు చేసేందుకు కృషి చేస్తుందన్నారు. ఒలంపిక్ క్రీడలు శారీరక మానసిక ఎదుగుదలకు తోడ్పడుతాయని అన్నారు. చదువుతోపాటు క్రీడలకు కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఉందని.. క్రీడలు భవిష్యత్ నిర్ణయించడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారు అన్నారు. వచ్చే ఒలంపిక్ క్రీడలలో తెలంగాణ రాష్ట్రం తరుపున క్రీడాకారులు తయారై పథకాలను సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కరీంనగర్ నుండి కూడా అంతర్జాతీయ ఒలంపిక్ పోటీల్లో పాల్గొనే విధంగా క్రీడాకారులు తయారు కావాలని పతకాలను సాధించి జిల్లాకు గుర్తింపు తీసుకురావాలని పిలుపునిచ్చారు. కోవిడ్ తో గత రెండు సంవత్సరాలు ఒలంపిక్ డే దినోత్సవాలకు దూరంగా ఉన్నా... క్రీడా శాఖ, క్రీడా సంఘాలు ఈ సంవత్సరం ఒలంపిక్ డే రన్ ఘనంగా నిర్వహించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఒలంపిక్ డే రన్ నిర్వహించిన క్రీడా సంఘాలకు క్రీడాకారులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లో క్రీడా సంఘాల నాయకులు చల్ల హరిశంకర్, నందిని మహిపాల్, డీ వై ఎస్ ఓ రాజా వీర్, వివిధ క్రీడల కోచ్ లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## శ్యాం ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళులు



ఇబ్రహీంపట్నం జూన్ 23 ప్రజాపాలన ప్రతినిధి :భారతీయ జనతా పార్టీ ఇబ్రహీంపట్నం మండలం అంబేద్కర్ చౌరస్తా యందుబిజెపి మండల మున్సిపల్ అధ్యక్షులు బూడిద నర్సింహారెడ్డి దండ శ్రీశైలం ఆధ్వర్యంలో శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన దివస్ కార్యక్రమం జరిగిందిఏక్ దేశ్ మే ధో నిషాన్ దో ప్రధాన్ ధో విధాన్ నహీ చలేగా నాయకుడు ఉ ఒడకూడదని మరియు కాశ్మీర్ గురించి పోరాటం చేసిన వ్యక్తి దేశ శ్రేయస్సు కోసం కష్టపడిన నాయకుడు దేశ ప్రజల గురించి ప్రాణాలు అర్పించిన నాయకుడికి నివాళ్ళిలు అర్పించడ%శీ% జరిగింది. మరియు అదేవిధంగా భారతీయ జనతా పార్టీ సబ్ కా వికాస్ సబ్ కా వికాస్ అనే విధంగా దేశ ప్రజలకు న్యాయం చేయాలని చివరి వరకు అంత్యోదయ వరకు ఈ వ్యక్తికి ఫలాలు అందాలని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం పనిచేస్తుంది ఈరోజు రాష్ట్రపతిని విద్యార్థిని అభ్యర్థిని గిరిజన మహిళకు కేటాయించడం జరిగింది గతంలో ఒక ముస్లింకు అదేవిధంగా దళిత నాయకునికి ఈ వర్గాన్ని కూడా కేటాయించడం జరిగింది ప్రజలు అభివృద్ధి చెందాలని దేశ ప్రధాని చించడం జరుగుతూ దేశాన్ని ముందుకు తీసుకుపోయిన టువంటి నాయకునికి ఈరోజు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నరేంద్రమోదీ గార్కి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ముత్యాల భాస్కర్ అసెంబ్లీ కన్వీనర్ నాయన సత్యనారాయణగారు శేఖర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి నల్ల మల్లారెడ్డి బాలకిషన్ మోర్చా అధ్యక్షులు శేఖర్ రెడ్డి, బాలశివుడు,మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో ఫార్మాసిటీ భూములను సందర్శిస్తా...

## ఫార్మా బాధిత రైతులకు అండగా ఉంటా

### టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి



ఇబ్రహీంపట్నం జూన్ 23 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండలం లోని ఫార్మాసిటీ బాధిత రైతులందరికీ కాంగ్రెస్ పార్టీ నీ అండ గా ఉంటుందని త్వరలో అక్కడి గ్రామాలకు కు విచ్చేసి రైతుల తో మాట్లాడుతానని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి తెలియచేశారు .గురువారం మధ్యాహ్నం గాంధీభవన్లో మేడిపల్లి రైతులు రేవంత్ రెడ్డి గారిని కలవగా ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ ఈ విషయం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, విజయ రెడ్డి, చెన్నారెడ్డి, మల్లు రవి, అనిల్ కుమార్ యాదవ్ చిలక మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఫార్మాసిటీ భూములు కోల్పోతున్న బాధితులు తదితరులు పాల్గొన్నారు .

## ప్రభుత్వ పాఠశాలలో వసతుల కల్పనకు కృషి

### కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి



మేడిపల్లి, జూన్23 (ప్రజాపాలన ప్రతినిధి) :పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు మరియు ప్రాథమిక పాఠశాలలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి సహకారంతో వసతుల కల్పనకు కృషి చేస్తానని 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆదేశానుసారంతో కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి మేడిపల్లి ప్రభుత్వ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాలు పెరుగుతుండడంతో మేయర్ సూచనల మేరకు ప్రతి పాఠశాలకు కావలసిన వాలంటీర్స్ ను నియమింపచేస్తామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. అనంతరం మేడిపల్లి ప్రభుత్వ పాఠశాలలో అదనపు గదులు మరియు పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ పనులను పరిశీలించారు. ఈ సమావేశంలో మేడిపల్లి ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్, పీర్జాదిగూడ ప్రధానోపాధ్యాయులు సుశీల రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతులకు కంది విత్తనాలు ఉచితంగా ప్రభుత్వమే పంపిణీ చేస్తుంది

## వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ బ్యూరో జూన్ 23 ప్రజాపాలన : రైతులకు కంది విత్తనాలను ప్రభుత్వమే ఉచితంగా పంపిణీ చేస్తుందని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. గురువారం వికారాబాద్ మండల పరిధిలోని మైలారం గ్రామంలో గ్రామ సర్పంచ్ కొంపల్లి భారతమ్మ నర్సింలు కార్యదర్శి జ్ఞానేశ్వర్ లతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ లి"మీతో నేను"లి కార్యక్రమంలో భాగంగా ఉదయం 6:30 గంటల నుండి 10:30 వరకు పర్యటించారు. గ్రామంలో నీరు రోడ్లపై పారడంతో మురుగు కాలువల నిర్మాణానికి కృషి చేద్దామన్నారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్లు నిర్మించుకొని వాటిని వాడుకలో ఉంచాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు ప్రమాదవశాత్తు మరణిస్తే లిరైతు భీమాలి కల్పిస్తుందని స్పష్టం చేశారు. రైతు భీమాకు దరఖాస్తు చేసుకోలేని రైతులు ఇంకా ఎవరైనా ఉంటే మరియు కొత్త పాస్ పుస్తకాలు వచ్చినవారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అందుకు రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామంలో అవసరమైన వీధులలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేసి, గ్రామంలో మరియు పంటపొలాల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలని, లో ఓల్టేజ్ సమస్య ఉండటంతో 25కెవి నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి ఎలాంటి అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ మంచినీటి నల్లా కనెక్షన్ ప్రతీ ఇంటికి కచ్చితంగా ఇవ్వాలని, లీకేజీలు లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ... సురక్షిత మంచి నీటి సరఫరా చేయాలని ఆదేశించారు. ప్రజలు సురక్షితమైన మిషన్ భగీరథ మంచి నీటిని త్రాగాలని సూచించారు. ప్రతి గ్రామంలో రైతులకు కంది విత్తనాల మిని కిట్స్ పంపిణీ చేయాలని వ్యవసాయ శాఖ వారిని ఆదేశించారు. రైతులకు కంది విత్తనాలు ఉచితంగా ప్రభుత్వమే పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మల్గ సత్తయ్య, ఎంపిఓ నాగరాజు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ గయాజ్ మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు ఎర్రవల్లి రవీందర్ మండల టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సత్తయ్య గౌడ్ వికారాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాప గారి విజయ్ కుమార్ రేషన్ డీలర్ మాణిక్ రెడ్డి ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## తెరాస ప్రజావ్యతిరేక విదానాలను, స్థానిక ఎమ్మెల్యే ఆగడాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలి

### కార్యకర్తల సమావేశంలో వివేక్ వెంకటస్వామి



బెల్లంపల్లి జూన్ 23 ప్రజా పాలన ప్రతినిధి: తెరాస ప్రజా వ్యతిరేక విధానాలను , బెల్లంపల్లి నియోజకవర్గంలో ఆ పార్టీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య చేస్తున్న ఆగడాలను ప్రజల్లోకి తీసుకు పోయి పార్టీ బలోపేతానికి బూత్ స్థాయి నుండి కార్యకర్తలు కృషి చేయాలని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపీ, వివేక్ వెంకటస్వామి అన్నారు. గురువారం బెల్లంపల్లి పట్టణంలో ఏర్పాటుచేసిన నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, శ్యాం ప్రసాద్ ముఖర్జీ, పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ, భారత మాత, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రభుత్వ భూములన్నీ తెరాస పార్టీ కార్యకర్తలకు అప్పనంగా పంచిపెడుతూ, కోట్లాది రూపాయల విలువ చేసే భూములను ,ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎక్కడికక్కడ బూ కబ్జాలకు పాల్పడుతూ, రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నారని, వీటన్నింటిని ప్రజలు నిలదీస్తే పోలీసులతో, పార్టీ కార్యకర్తలతో బిజెపి కార్యకర్తలను, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఎట్టి పరిస్థితుల్లో దాన్ని సహించేది లేదని ఆయన అన్నారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు పార్టీ ఎల్లవేళలా అందుబాటులో అండగా ఉ ఒటుందని, రాబోయేది బిజెపి, ప్రభుత్వమేనని ఆయన అన్నారు. అనంతరం పార్టీలో చేరిన యువకులకు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి రఘునాథరావు, జిల్లా ఇంచార్జ్ పల్లె గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శిముని మంద రమేష్, పట్టణ అధ్యక్షులు కోడి రమేష్, ప్రధాన కార్యదర్శి రాచర్ల సంతోష్, వివిధ మోర్చాలకు చెందిన నాయకులు, పార్టీ కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలకు ప్రతి రోజు చిన్నారులను పంపించాలి



వికారాబాద్ బ్యూరో జూన్ 23 ప్రజాపాలన :అంగన్వాడీ కేంద్రాలకు ప్రతి రోజు చిన్నారులను పంపించాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి కేతావత్ లలిత కుమారి తల్లిదండ్రులను కోరారు . గురువారం వికారాబాద్ మండల పరిధిలోని మైలార్ దేవరంపల్లి గ్రామంలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా సంక్షేమ ఆదికారిణి లలిత కుమారి మాట్లాడుతూ ప్రతి కేంద్రంలో ఈ సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా అంగన్వాడీ సెంటర్ ద్వారా అందిస్తున్న సదుపాయాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రానికి వచ్చే పిల్లలకు సమతుల్య నాణ్యమైన బలవర్ధకమైన ఆహారాన్ని అందించడంతోపాటు నాణ్యమైన విద్యను కూడా అందిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. పిల్లలను ఇంటి వద్ద ఉంచటం కన్నా , అంగన్వాడీ కేంద్రానికి పంపించటం ఉత్తమమని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రానికి వచ్చే పిల్లలు వయసుకు తగ్గ మరియు వయసుకు తగ్గ బరువు ఉన్నారా లేరా అనే విషయంలో రెగ్యులర్గా పిల్లల్ని కొలతలు తీయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అంతేకాక అంగన్వాడీ కేంద్రంలో ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న పిల్లల్ని అంగన్వాడి టీచర్ల ద్వారా తమ గ్రామ పరిధిలోని ప్రైమరీ స్కూల్లో అడ్మిషన్ చేయడం జరుగుతుందని చెప్పారు. అయితే ఈ రోజు మన గ్రామ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో రెండున్నర సంవ త్సరాల లోపు ఉన్న పిల్లలకు సామూహిక అక్ష రాభ్యాసం కార్యక్రమం నిర్వహించడం చాలా మంచి పరిణామమని కొనియాడారు. అంగన్వాడీ కేంద్రానికి వచ్చే పిల్లలకు ప్రతిరోజు అనుబంధ పోషకాహారం , అన్నం , పప్పు గుడ్డుతో మధ్యాహ్న భోజనం ఇస్తున్నామని చెప్పారు . గర్భిణీలకు బాలింతలకు కూడా అంగన్వాడి కేంద్రం ద్వారా ఇచ్చే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. మెడికల్ డిపార్ట్మెంట్ ద్వారా అందించే సేవలను కూడా సద్వినియోగం చేసుకోవాలని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వికారాబాద్ ప్రాజెక్ట్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అప్పుడే పుట్టిన పిల్లల నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లల్ని అంగన్వాడీ కేంద్రాల్లో పేరును నమోదు చేయించుకోవాలని పేర్కొన్నారు. అంగన్వాడీ పిల్లలకు వచ్చే పిల్లలకు నాణ్యమైన భోజనంతో పాటు ఆటా పాటలతో కూడిన విద్యను అందించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమానికి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు అంజయ్య, గ్రామ ఉపసర్పంచ్, హెల్త్ సూపర్వైజర్, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు హాజరయ్యారు.

## గుండెపోటుతో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మృతి

### వారి కుటుంబాన్ని పరామర్శించిన అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని



బోనకల్, జూన్ 23 ప్రజా పాలన ప్రతినిధి : మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామం లోని గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇరుగు గాలి బ (55) గురువారం తెల్లవారు జామున 6 గంటలకు గుండెపోటుతో మృతి చెందారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ మృతి పట్ల పలువురు సంతాపం తెలియజేశారు అలాగే మధిర శాసనసభ్యులు భట్టి విక్రమార్క,సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ నందిని పార్టీ జెండా కప్పి సంతాపం తెలియజేశారు. అదేవిధంగా వారి కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిలారు వెంకటేశ్వర్లు , మర్రి రామారావు, సీతారాములు, రాజు ,గోవిందపురం సర్పంచ్ ఉమ్మినేని బాబు , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధ్వజస్తంభం ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల నాగేశ్వరరావు..



పాలేరు జూన్ 23 ప్రజా పాలన ప్రతినిధి :ఖమ్మం జిల్లా,పాలేరు నియోజకవర్గం, నేలకొండపల్లి మండలం నేలకొండపల్లి పట్టణంలో శ్రీ రాజ గోపాలస్వామి ధ్వజ స్తంభ ప్రతిష్టా కార్యక్రమం లో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల నాగేశ్వరావు, పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలునిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, పాలేరు నియోజకవర్గ సేవాదళం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, నేలకొండపల్లి మండల బీసీ సెల్ అధ్యక్షుడు గుడిపోయిన వెంకటేశ్వర్లు, నాయకులు ఎడవెల్లి నాగరాజు, పగిడి కత్తుల సుదర్శన్,వంగూరి బాలాజి.తదితరులు వారి వెంట పూజా కార్యక్రమాలల్లో పాల్గొన్నారు...

## ఛత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ



మెట్ పల్లి, జూన్ 22 (ప్రజాపాలన ప్రతినిధి): మెట్ పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ మరియు హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఈటేల రాజేందర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు మోరపెల్లి సత్యనారాయణ, మాజీ కరీంనగర్ జడ్పీ చైర్ పర్సన్ తుల ఉమా, మాజీ జడ్పీటీసీ సభ్యురాలు సునీత వెంకట్, జేయన్ వెంకట్, వెల్లుల్ల గ్రామ ప్రజలు మరియు బీజేపీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | - | మయూర్ సెంటర్ | - | 9160400339 |
| మాలేడు నరేందర్ | - | ఖమ్మం రూరల్ | - | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | - | ఖమ్మం టౌన్ | - | 9948327333 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్య.శ్రీను | - | బోనకల్ | - | 8688810293 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీపట్నం | - | 9618028334 |
| సాయికృష్ణ | - | వైరా | - | 9951486635 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9000178307 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | - | కొడంగల్ | - | 9866027635 |
| టి.సురేష్ చారీ | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| డి.భాస్కర్ | - | బెల్లంపల్లి | - | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - | జన్నారం రూరల్ | - | 9493314399 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| గొడ్లబాబూరావు | - | తల్లాడ | - | 9848236015 |


## శ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపము నూతన లిఫ్ట్ ప్రారంభోత్సవం



మధిర జూన్ రూరల్23 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో గురువారంనాడు శ్రీ వాసవి ఆర్యవైశ్యలికళ్యాణ మండపం నూతన లిఫ్ట్ ప్రారంభోత్సవంఘనంగా నిర్వహించిన ఆర్య వైశ్యులు లిఫ్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలిశ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపము నందు లిఫ్ట్ ను ప్రారంభించిన కళ్యాణ మండప అధ్యక్షుడు శ్రీ కురువెళ్ళ కృష్ణ దంపతులు మరియు పశురా గ్రూప్స్ అధినేత పబ్బతి రవి దంపతులు ఘనం,గా ప్రారంభించారు. కురువెళ్ళ కృష్ణ మాట్లాడుతూ శ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపం లో లిఫ్ట్ వలన పెద్దలకు చాలా ఉపయోగకరం ఉన్నది కావున ఎవరైనా కళ్యాణమండపంలో పెళ్లిళ్లు లేక ఫంక్షన్లు చేయదలుచుకున్న వారు శ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపం నందు లిఫ్ట్ వల్ల చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఈ లిఫ్ట ఉండటం వలన శుభకార్యాలు ఎక్కువ వస్తాయని తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపం గౌరవ అధ్యక్షుడు రంగా వెంకటేశ్వరరావు, మాజీ కళ్యాణ మండపం అధ్యక్షుడు ఇరుకుల్ల లక్ష్మినరసింహారావు, ప్రధాన కార్యదర్శి నాళ్ల శ్రీనివాసరావు, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు వనమా వేణుగోపాలరావు, ఆర్య వైశ్య కళ్యాణ మండపం ట్రెజరర్ వనమా ఝాన్సీ లక్ష్మి, వార్షిక కళ్యాణ మండపం అధ్యక్షుడు మిర్యాల రమణగుప్తా, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం అధ్యక్షుడు కపిలవాయి జగన్ మోహన్ రావు, మధిర మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దాచేపల్లి ముత్యాలరావు, మధిర పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వనమా కిరణ్ కుమార్ , రంగా హనుమంతరావు, రంగా అప్పారావు,దేవి శెట్టి రంగారావు,పలువురు ఆర్య వైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## రైతులకు కంది విత్తనాలు ఉచితంగా ప్రభుత్వమే పంపిణీ చేస్తుంది

### వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్ బ్యూరో జూన్ 23: గురువారం నాడు వికారాబాద్ ఎమ్మెల్యే లిడాక్టర్ మెతుకు ఆనంద్లి గారు లి"మీతో నేను"లి కార్యక్రమంలో భాగంగా లివికారాబాద్లి మండల పరిధిలోని లిపీలారంలి గ్రామంలో లి6:30లి నుండి 10:30 వరకు పర్యటించారు. గ్రామంలో నీరు రోడ్లపై పారడంతో మురుగు కాలువల నిర్మాణానికి కృషి చేద్దామన్నారు.ప్రతి ఇంటికి మరుగుదొడ్లు నిర్మించుకొని వాటిని వాడుకలో ఉంచాలన్నారు.తెలంగాణ ప్రభుత్వం రైతులకు ప్రమాదవశాత్తు మరణిస్తే లిరైతు భీమాలి కల్పిస్తుందని, రైతు భీమాకు దరఖాస్తు చేసుకోలేని రైతులు ఇంకా ఎవరైనా ఉంటే మరియు కొత్త పాస్ పుస్తకాలు వచ్చినవారు దరఖాస్తు చేసుకోవాలని, అందుకు రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామంలో అవసరమైన వీధులలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేసి, గ్రామంలో మరియు పంటపొలాల్లో వేలాడుతున్న ఏవిద్యుత్ తీగలను సరిచేయాలని, లో ఓల్టేజ్ సమస్య ఉండటంతో 25%ఖఎ% నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి ఎలాంటి అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ మంచినీటి నల్లా కనెక్షన్ ప్రతీ ఇంటికి కచ్చితంగా ఇవ్వాలని, లీకేజీలు లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ... సురక్షిత మంచి నీటి సరఫరా చేయాలని ఆదేశించారు, ప్రజలు సురక్షితమైన మిషన్ భగీరథ మంచి నీటిని త్రాగాలని సూచించారు.ప్రతి గ్రామంలో రైతులకు కంది విత్తనాల మిని కిట్స్ పంపిణీ చేయాలని వ్యవసాయ శాఖ వారిని ఆదేశించారు. రైతులకు కంది విత్తనాలు ఉచితంగా ప్రభుత్వమే పంపిణీ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి: ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



మేడిపల్లి, జూన్ 23 (ప్రజాపాలన ప్రతినిధి) :రానున్న వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొనిఉప్పల్ సర్కిల్లోని అన్ని డివిజన్లలో పెండింగులో ఉన్న పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అధికారులకు సూచించారు. ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో పట్టణ ప్రగతిలో సాధించిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల నుంచి వచ్చిన వినతులు చేయవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై అన్ని శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి మాట్లాడుతూ సంబంధించిన ప్రతిపాదనలను త్వరతగతిన తయారు చేయాలని, రానున్న వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని నాల ,డ్రైనేజీ పనులను త్వరగా పూర్తి చేయాలని, వంగిపోయిన విద్యుత్ స్తంభాలను ఆధునీకరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్బినగర్ జోనల్ కమిషనర్ పంకజ, ఉప్పల్ డీసీ అరుణ కుమారి,ఈఈ నాగేందర్, జలమండలి మేనేజర్ జాన్ షరీఫ్, ఎలక్ట్రికల్ డిఈ. సాయి ప్రసాద్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వెంకటరమణ , టిపిఎస్ మౌనిక ,ప్రాజెక్ట్ ఆఫీసర్ రమాదేవి డిఈ. నిఖిల్ రెడ్డి డిఈ. నాగమణి, ఎస్డబ్ల్యూడిఈ చందన, శానిటేషన్ సూపర్వైజర్ సుదర్శన్ అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ ప్లేట్స్ ను పంపిణీ చేసిన కాంగ్రెస్ నేత రాగిడి లక్ష్మారెడ్డి



మేడిపల్లి, జూన్ 23 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో మధుర చారిటబుల్ ట్రస్ట్ మరియు ఆర్ ఎల్ ఆర్ హెల్ప్ లైన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు ప్లేట్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మధుర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొని పాఠశాలలోని 900 మంది విద్యార్థులకు ప్లేట్స్, నోట్ బుక్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పదవ తరగతి చదివిన పేద విద్యార్థులకు ఆపై చదువులు చదువుకోడానికి స్తోమత లేక ఇబ్బంది పడుతున్న వారికి మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నేను చేయూతని అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నమల్లాపూర్ డివిజన్ ప్రెసిడెంట్‌నెల్లుట్ల శ్రీనివాస్ గౌడ్, ఉప్పల్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ సాయి గౌడ్, పీజీ సుదర్శన్, రాజుగౌడ్, మాత్తల రాజు గౌడ్, ఎం బాలరాజు, కె బాలరాజు, ప్రభాకర్ రెడ్డి, ఫసిఉద్దీన్, ఎండీ రిజ్వాన్, టిల్లు ముదిరాజ్,కే సాయి, టిల్లు గౌడ్, విన్ను యాదవ్, గౌస్, శ్రీరాములు, రియాజ్ , పాఠశాల ఉఛ్యాయులు పాల్గొన్నారు.

## డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే, జెడ్పీ చైర్ పర్సన్



జగిత్యాల, జూన్ 23 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామంలో భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజేంద్రప్రసాద్, సర్పంచులు నడెం రత్నమాలశంకర్, తిరుపతి, సత్తమ్మగంగారాం, గంగనర్సురాజన్న, ఎంపీటీసీ శ్రీనివాస్, ఉప సర్పంచ్ గణేష్, మాజీ కౌన్సిలర్ బాలే శంకర్, పట్టణ ఉపాధ్యక్షులు దుమాల రాజ్ కుమార్, నాయకులు ఆంజనేయులు, రాజేందర్,తిరుపతి, శ్రీకాంత్, అభి, విజయ్, శ్రీనివాస్, సంఘం అధ్యక్షులు గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్లో శ్రేష్ఠ కంటి జనరల్ హాస్పిటల్ ప్రారంభించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి



మేడిపల్లి, జూన్ 23 (ప్రజాపాలన ప్రతినిధి):ఉప్పల్ బస్టాండ్ నుండి వెంకటేశ్వర స్వామి దేవాలయానికి వెళ్లే ప్రధాన రహదారి గాంధీనగర్లో డాక్టర్ యస్. శ్రీ కుమార్, డాక్టర్ యస్ రజిత నూతనంగా ఏర్పాటు చేసిన శ్రేష్ఠ కంటి మరియు జనరల్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ మందముళ్ళ రజితపరమేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఆధునిక టెక్నాలజీతో ఆస్పత్రిని అందుబాటులోకి తెచ్చినట్టుగా డా. యస్.శ్రీ కుమార్, డా యస్ రజిత ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ కుమార్, డివిజన్ అధ్యక్షులు బాకరం లక్ష్మణ్, సల్ల ప్రభాకర్ రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ, బ్యాండ్ మహేష్, ఢిల్లీ చంద్రశేఖర్ రెడ్డి, సతీష్ కుమార్, జిత్తురెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి: కార్పొరేటర్ చేతన హరిష్



మేడిపల్లి, జూన్23 (ప్రజాపాలన ప్రతినిధి) : వర్షాకాలంలో ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరిష్ సూచించారు. ఈమేరకు కార్పొరేటర్ హబ్సిగూడలోని గిరిజన బస్తీ వాసులను కలిసి బస్తీలో పర్యటించి వర్షాకాలం వస్తున్నందున ముందస్తు జాగ్రత్త నివారణ చర్యలను పర్యవేక్షించారు. నివాస స్థలాల చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని లేనిచో అంటు వ్యాధులు, జ్వరాలు వ్యాపిస్తాయని తెలియజేశారు. కావున బస్తీవాసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరిసరాలను ఎలా శుభ్రంగా ఉంచుకోవాలనో ఎంటమాలజీ అధికారులు నరేష్ రెడ్డి, సాయి రెడ్డి మరియు వారి సిబ్బందితో కలిసి బస్తీవాసులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సంజయ్ పటేల్, న్యాలకొండ సుమన్ రావు, రంగా రవి, పర్తియానాయక్, చింతకింది ప్రవీణ్, ప్రవీణ్ ,చారి, శివగౌడ్ పాల్గొన్నారు.

## నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంథాలయానికి లక్ష రూపాయలు విరాళం అందజేసిన దాత కర్ణాటి శంకర్ రావు ....



పాలేరు జూన్ 23 ప్రజాపాలన ప్రతినిధి :.నేలకొండపల్లి ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయంలో పేద విద్యార్థులు చదువుకునేందుకు అవసరమైన పుస్తకాల కోసం రిటైర్డ్ టీచర్ కర్నాటి శంకర్రావు వారి శ్రీమతి కమల జ్ఞాపకార్థం ఒక లక్ష రూపాయల చెక్కును గురువారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా దాత కర్నాటి శంకర్ రావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో చదువుతున్న పేద బడుగు విద్యార్థుల చదువుల కోసం అవసరమైన డిగ్రీ పుస్తకాలతో పాటు వివిధ పోటీ పరీక్షల పుస్తకాలను కొనుగోలు చేసేందుకు తమ వంతు ఉడతాభక్తిగా లక్ష రూపాయలు అందించినట్లు చెప్పారు. తమ ఆర్థిక సహాయంతో పేద విద్యార్థులు గ్రంథాలయంలో ఉంచిన పుస్తకా లు చదివి ఉన్నత స్థానాలకు చేరితే తమకు అంతకంటే సంతోషం మరొకటి ఉండదని వారు అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ పేద విద్యార్థుల చదువుల కోసం విలువైన పుస్తకాలు అందించిన కర్నాటి శంకర్రావు దాతృత్వం గొప్పదని విద్యార్థులు అధ్యాపకులు తరపున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .ఇంకా దాతలు ముందుకొచ్చి ఈ కళాశాల అభివృద్ధికి సహకరిస్తే విద్యార్థులను ఉన్నత స్థానాలకు చేరుకునేలా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ సందర్భగా దాత శంకర్ రావును ను శాలువాతో ప్రిన్సిపాల్ అధ్యాపకులు సత్కరించారు కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎన్ మాధవరావు %ఎష్ట్ర%.శ్రీనివాస్ , జానకిరామారావు, కోటమ్మ, కవిత ఎస్ఎం రఫి ,డాక్టర్ వెంకటరాజం,పద్మలత,రిటైర్డ్ లెక్చరర్ సాధు రవాణా రాధాకృష్ణమూర్తి లు పాల్గొన్నారు.

## మల్లన్న గుడి నిర్మాణానికి విరాళం అందించిన దాతలు



ఇబ్రహీంపట్నం జూన్ తేది 23ప్రజాపాలన ప్రతినిధి :ఈరోజున తుర్కయంజాల్ మున్సిపాలిటీ లోని మునగనూరు గ్రామంలోని మల్లన్న గుట్ట దగ్గర నవగ్రహాల గుడి నిర్మాణంలో భాగంగా పై కప్పు స్లాబ్ నిర్మించడం జరిగింది. ఈ కార్యక్రమం లో దాతలు మేకం లక్ష్మయ్య మరియు గుడి ధర్మకర్తలు శ్రీనివాస్ గౌడ్,వీరేశం గౌడ్ మరియు తుర్కయంజాల్ మున్సిపాలిటీ తెరాస పార్టీ అధ్యక్షుడు వేముల అమరేందర్ రెడ్డి మరియు ఇంజనీరింగ్ అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..

## జై ఆంధ్రా - ముఖ్యమంత్రి పివి



**బిఎస్.రాములు**
సామాజిక వేత్త
బిసి కమీషన్ మాజీ చైర్మన్

కస్తూరి వీరేశం పద్మశాలీలలో పేరెన్నికగన్నవారు. కస్తూరి వీరేశం సాయమ్మ దంపతులకు తొమ్మిదిమంది సంతానం. 1) కస్తూరి పెద్ద రాజనర్సింహులు, 2) కస్తూరి రాజనర్సయ్య, 3) కస్తూరి రామన్న, 4) కస్తూరి లక్ష్మణ్,

1) బూస అమ్మక్క – బూస లచ్చన్న, 2) అనుమల్ల లస్మక్క – లక్ష్మీరాజం, 3) చెన్న గౌరమ్మ – నారాయణ, 4) చెన్న గంగుబాయి – సాయన్న, 5) మిట్టపెల్లి ఈశ్వరమ్మ – రాజమల్లయ్య.

కస్తూరి పెద రాజనర్సింహులకు ఐదుగురు సంతానం. 1) వనమాల కౌసల్య – ఈశ్వరయ్య, 2) బూస గంగాభవాని – బూస గంగారాం, 3) డా॥ కస్తూరి సతీష్ – డా॥ స్వర్గం సుగుణ, 4) కస్తూరి రమేష్ – బొద్దుల అనురాధ 5) కస్తూరి రాజేష్ – కొక్కుల కృష్ణవేణి.

కస్తూరి రమేష్‌ను కస్తూరి రాజనర్సయ్య, వెంకటమ్మ దంపతులకు సంతానం లేకపోవడంతో దత్తత తీసుకున్నారు.

బూస లచ్చన్న, అమ్మక్క దంపతులకు ఐదుగురు సంతానం. 1) మ్యాన గంగక్క, 2) నీలక్క, 3) బూస గంగారాం, 4) బూస రామచంద్రం, 5) గూడూరు లలిత.

అనుమల్ల లచ్చిరాజం దంపతులకు 1) కొండ విజయ – లక్ష్మణ్, 2) అనుమల్ల దేవరాజం – భారతి, 3) గూడూరు జయమ్మ – రామచంద్రం, 4) అనుమల్ల బాలకిషన్ – వనజ.

చెన్న గౌరమ్మ నారాయణ దంపతులకు 1) చెన్న జగదీశ్వర్, 2) డా॥ చెన్న శంకర్, 3) చెన్న పురుషోత్తం, 4) బేతి శ్యామల, 5) చెన్న కిషన్, 6) గోనె సరోజ, 7) దాసరి సరళ (చిట్టి) 8) చెన్న రాజేందర్.

చెన్న గంగుబాయి, సాయన్న దంపతులకు 1) గుంటుక అమ్మాయక్క, 2) వేముల, 3) చెన్న గంగాధర్, 4) వనమాల సునంద, 5) చెన్న శ్రీనివాస్.

***పెళ్లిచూపుల్లో పరస్పర పరిచయాలు:***

పెళ్లిచూపుల్లో పరస్పరం పరిచయాలయ్యాయి. మా నాన్న చిన్నప్పుడే పోయి అమ్మ బీడీలు చేస్తుందని, ముగ్గురు అన్నదమ్ములని, నేను నడిపోడిని అని, ఇంకో తమ్ముడు ఉన్నాడని అనేక వివరాలు తెలుసుకున్నారు. చెన్న నారాయణ, చెన్న గౌరమ్మ దంపతులు అలా మౌనంగా కూర్చున్నారు. కస్తూరి రాజనర్సయ్య భార్య వెంకటమ్మ పిల్లను పరిచయం చేసింది.

మా అమ్మ పెళ్ళి చూపుల్లో శ్యామలను నఖశిఖ పర్యంతం చూసి తలలో సుడులున్నాయేమోనని చూసిందట. రెండు సుడులుంటే మంచిది కాదని, ఆనాటి నమ్మకం. కూర్చున్నదాన్ని లేచి నడువమన్నది. నడిపించింది. ఆ తర్వాత ఇంట్లోకి వెళ్లిపోయింది. అమ్మ ఎన్ని బీడీలు చేస్తుందని అడిగింది. రోజుకు పన్నెండు వందల బీడీలు దాకా చేస్తుందని శ్యామల తల్లి చెప్పడంతో అమ్మ కల్లు సంతోషంతో నిప్పారాయి. అవీ, ఇవీ ముచ్చటించిన తర్వాత మా మా మేనమామ బేతి రాములు కొడుకు బేతి ఆనందం పెళ్లి ముచ్చట ముందుకు వచ్చింది. 1967లో కస్తూరివాళ్ళ ఆడబిడ్డ బిడ్డ కళావతిని ఆనందంకు ఇచ్చి పెళ్ళి చేశారు. ఆ విషయం అమ్మకు తెలుసు. వాళ్ళందరికి తెలుసు. ఆ విషయమై సుదీర్ఘంగా చర్చించారు.

ఆనందం భార్య కళావతి కూడా కస్తూరి వాళ్ల బిడ్డ బిడ్డే. శ్యామల కూడా అలా కస్తూరివాళ్ల బిడ్డ బిడ్డే. ఒకే ఇంటికి బావ బామ్మర్దులకు కస్తూరివాళ్ల ఆడబిడ్డలను ఇవ్వడం పొసుగుతుందా అని చర్చించారు. ఇటు మూడు తరాలు, అటు మూడు తరాలు రక్త సంబంధాలు కలువలేదు. కళావతి, శ్యామల వరుసకు అక్కచెల్లెల్లు అవుతారు. కనుక రేపు పుట్టిన పిల్లలకు మేన సంబంధంగా పెళ్లిల్లు చేసుకోవడం కుదరదు. అది తప్ప మిగతా విషయంలో అభ్యంతరం ఉండాల్సిన అవసరం లేదు అని పెద్దలు చర్చించుకున్నారు. అలా చర్చించి ఇరుపక్షాలు అంగీకరించారు. అలా జరిగిన పెళ్లిచూపులకు ఇరు పక్షాల పెద్దలతోపాటు కొక్కుల మారుతి కూడా పాల్గొన్నాడు.

పెట్టుపోతలు పెద్దలు మాట్లాడుకున్నారు. రెండువేల రూపాయలకు గాను ఐదు తులాల బంగారం పోను రెండు వందల యాభై రూపాయలు ఇవ్వడం నిశ్చయమైంది. దీపావళికి సైకిలు, గడియారం ఇవ్వడానికి ఒప్పుకున్నారు.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

# భారతీయ జనతా పార్టీ తోనే మహిళలకు సముచిత స్థానం

బోనకల్, జూన్ 22 ప్రజా పాలన ప్రతినిధి:: స్థానిక మండల కేంద్రం లోని యువనేత బీపీ నాయక్ క్యాంపు కార్యాలయంలో జరిగిన గిరిజన మోర్చా మండల అధ్యక్షులు భూక్య సైదా నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఒక సాధారణ దశ నుండి జార?ండ్ తొలి మహిళా గవర్నర్ గా ఎదిగిన గిరిజన మహిళ నేత ద్రౌపతి ముర్మ్ ను ఎన్డీఏ రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించడం ప్రియతమ నేత ప్రధాని నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మహిళా మోర్చా

## మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు మందా రాజ్యం



మండల అధ్యక్షురాలు మంద రాజ్యం మాట్లాడుతూ మహిళలకు భారతీయ జనతా పార్టీ ఇస్తున్న సముచిత స్థానం మరి ఏ ఇతర పార్టీ ఇవ్వడం లేదని, మహిళా సాధికారతకు కట్టుబడి ఉంది అనడానికి మహిళలకే అందులో గిరిజన జాతికి రాష్ట్రపతి పదవి ఇవ్వడం నిలువెత్తు సాక్ష్యం అని అన్నారు. అనంతరం యువ నేత బీపీ నాయక్, ఓబీసీ మోర్చా కార్యదర్శి జంపాల రవి లు మాట్లాడుతూ ఇప్పటి వరకు ఏర్పడ్డ ఎన్డీఏ ప్రభుత్వాలు ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలకు పెద్దపీట వేశాయని భారతీయ జనతా పార్టీ దేశంలో ఉన్నటు వంటి సత్తా కలిగిన వారికి దేశ అత్యున్నత స్థాయిలో కూర్చోబెట్టడం, వారిని ఉన్నత స్థాయిలో ఎన్నో అవకాశాలు కల్పిస్తూ ప్రపంచంలో కూడా వారికి ఒక గొప్ప పేరు ప్రఖ్యాతులు కలిగించడం కేవలం ఒక్క బీజేపీ పార్టీకే మాత్రమే సాధ్యం గతంలో ముస్లిం సామాజిక వర్గం నుంచి ఏపీజే అబ్దుల్ కలాం , మొన్న ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన రామనాథ్ కోవిద్, నేడు గిరాజన బిడ్డ మహిళ అయిన ద్రౌపతి ముర్మ్ ని రాష్ట్రపతి అభ్యర్థి గా ప్రకటించటం యావత్ మహిళ లోకనికి గర్వకారణం అని ఈ సందర్భంగా బీజేపీ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ప్రధాన మంత్రి నరేంద్రమోడీ , అమిత్ షా, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యువ మోర్చా అధ్యక్షుడు కాలసాని పరశురామ్, మహిళ మోర్చా మండల నాయుకురాలు తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంను పట్టించుకోని మండల పరిషత్ అధికారులు



బోనకల్, జూన్ 22 ప్రజా పాలన ప్రతినిధి: ప్రభుత్వ కార్యాలయాలు,సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచార హక్కు సామాన్యుడికి ఏ ఆఫీసుకు వెళ్ళినా పనిచేయించుకోవటం,తనకు కావలసిన సమాచారాన్ని రాబట్టటం కష్టతరమైన నేపథ్యంలో భారత ప్రభుత్వం 12 అక్టోబర్ 2005 తేదీన ఈ సమాచార హక్కు చట్టం భారతదేశమంతటా అమలులోకి వచ్చింది.దీనిని ఉపయోగించుకొని,ప్రభుత్వ పనులపై సమచారాన్ని పొందవచ్చు.వివరాల్లోకి వెళ్తే స్తానిక బోనకల్ మండల కేంద్రమునందు బోనకల్,ముష్టికుంట్ల,రాయన్నపేట, గోవిందాపూరం(ఎల్),చిన్నబీరవల్లి, రావినూతల మొదలైన గ్రామాల్లో నిర్మించిన రైతు వేదికల నిర్మాణ ఖర్చుల వివరాలు,రైతు వేదికల ఖర్చులకు గ్రామ పంచాయతీ నిధుల నుంచి ఖర్చు వివరాలు తీర్మానాలు, ప్రభుత్వా ప్రకారం రైతు వేదికల అంచనా వ్యయం గురించి సదరు వ్యక్తి సమాచార హక్కు చట్టం ద్వారా స్తానిక మండల పరిషత్ కార్యాలయ పౌరసమాచార అధికారిని ఏప్రిల్ 18 వ తేదీన వివరాలు అడగ్గా సమాచారం కోరిన నాటి నుంచి నేటి వరకు అధికారులు కనీసం ఏటువంటి వివరాలు సదరు పిర్యాదు దారుకి అందించకపివడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ తనకు రావాల్సిన సమచారం అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన మండల పరిషత్ కార్యాలయ అధికారులపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు దారుడు కోరడం జరిగింది.

## ఆత్కూర్ క్రాస్ రోడ్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ఏర్పాటుకు సన్నాహాలు



మధిర జూన్ 23 ప్రజా పాలన ప్రతినిధి మండలం పరిధిలో గురువారం నాడు అనుమతి కోసం కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తు చేసిన మద్దెల ప్రసాదరావు మధిర మండలం ఆత్కూర్ క్రాస్ రోడ్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ఏర్పాటు కోసం అనుమతి ఇవ్వాలని కోరుతూ ఈరోజు వైయస్సార్ తెలంగాణ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మద్దెల ప్రసాదరావు నాయకత్వంలో జిల్లా అధ్యక్షులు లక్కినేని సుధీర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల పాదయాత్ర 1200 కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా మధిర మండలం ఆత్కూరు క్రాస్ రోడ్లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేసి వైఎస్ షర్మిల చేత ప్రారంభోత్సవం చేశారు. ఈ విగ్రహానికి అనుమతి లేదంటూ షర్మిల ప్రారంభించిన అనంతరం తొలగించారు. దీంతో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ దళిత సంఘం జిల్లా అధ్యక్షులు మద్దెల ప్రసాదరావు నాయకత్వంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు చట్టపరంగా ముందుకు వెళ్లాలని లక్ష్యంతో ముందుగా అనుమతి కోసం కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా మద్దెల ప్రసాదరావు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి అనుమతి పొందిన తర్వాత ట్రాఫిక్కి ఇబ్బందులు లేకుండా ఆత్కూరు సర్కిల్లో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం మండల అధ్యక్షుడు మల్లారెడ్డి బోనకల్ మండలం అధ్యక్షులు మౌలానా మరియు రాంబాబు పాల్గొన్నారు.

# భువనగిరిలో ప్రపంచ ఒలింపిక్ డే రన్




యాదాద్రి భువనగిరి జిల్లా 23 జూన్ ప్రజాపాలన: ప్రపంచ ఒలింపిక్ డే రన్ సందర్భంగా బేస్తవారం నాడు రోటరీ క్లబ్ మరియు ఇతర సంస్థల సహకారంతో పలు కార్యక్రమాలు నిర్వహించారు.భువనగిరి జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఉదయం 07.00 లకు యాదాద్రి భువనగిరి జిల్లా హాకీ అసోసియేషన్, రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి పోర్ట్, డా.పద్మజ సంతాన సాఫల్య కేంద్రం, హబ్సిగూడా, హైదరాబాద్ ఆధ్వర్యంలో ప్రపంచ ఒలింపిక్ డే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షులు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి (సీనియర్ రోటరీ సభ్యులు,భువనగిరి) జెండా ఊపి ప్రారంభించారు. పిదప అసిస్టెంట్ గవర్నర్ 22–23 రోటరీ క్లబ్ 3150 గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి కాగడా జ్యోతిని వెలిగించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా హాకీ అసోసియేషన్ కార్యదర్శి ఒవైసీ ఖాద్రి, భువనగిరి పట్టణ వాకర్స్ సోదరులు, నీలం రమేష్, రమేష్ రెడ్డి చిన్నారులు విద్యార్థులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ పేరు పేరున అధ్యక్షులు ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీ దివ్య షిరిడి సాయిబాబా మందిరము సాయి ప్రసాదం



మధిర జూన్ 23 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు శ్రీ శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో దాతలు సహకారం సాయి ప్రసాదం జ్యేష్ట మాసంశ్రీ దివ్య షిర్డీ సాయిబాబాదేవాలయం మందిరము నందు సాయి ప్రసాదం జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపింది ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ ఈ గురువారం నాడు బాబా సన్నిధిలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం ఆ సాయి దీవెనలు అందరికీ ఉండాలని అందులో ఆ సాయి కృప మా కుటుంబానికి ఉండాలని వారు తెలిపారు ఈ సందర్భంగా ఆలయం శ్రీ దివ్య షిరిడి సాయి బాబా మందిరం చైర్మన్ పబ్బతి రవి కుమార్ మాట్లాడుతూ ప్రతివారం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం జరుగుతుందని అదేవిధంగా గురువారం సాయంత్రం భక్తులచే సాయి పల్లకి సేవ భజన జరుగుతోందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలోకమిటీని భక్తులు నిర్వాహకులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీ దివ్య షిరిడి సాయిబాబా భక్తులు నిత్య సేవకులు పబ్బతి నాగేశ్వర రావు, మైలవరపు రాము, చల్లగుండ్ల సత్యవతి చేత అన్నదాన వితరణ చేసినారు మరియు కమిటీ సభ్యులు, ఆచార్యులు పాల్గొన్నారు

## కోవిడ్ బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ: ఎంపీపీ మొండెం లలిత



మధిరజూన్ 23 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో గురువారం నాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోకోవిడ్ బాధిత కుటుంబాల పిల్లలకు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మెండెం లలిత ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. మధిర, ఎర్రుపాలెం మండలాలకు చెందిన 19 మంది బాధిత కుటుంబ పిల్లలకు లిసోప్ ఆర్ది చిల్డ్రన్స్ ఆఫ్ ఇండియాలి వారి సహకారంతో నిత్యావసర సరుకులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ విజయ భాస్కర్ రెడ్డి ఎం ఈ ఓ వై ప్రభాకర్ చైల్డ్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాసరావు ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత పాల్గొన్నారు

## ఆరోగ్య హెల్తు సబ్ సేంటరును వినియేగించుకోండి:సర్పంచ్ మర్రి తిరుపతిరావు



బోనకల్, జూన్ 23 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ మర్రి తిరుపతిరావు ఆధ్వర్యంలో ఆరోగ్య హెల్తు సేంటరు ప్రారంభం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మర్రి తిరుపతిరావు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అందుబాటులో ప్రతి గురువారం, శనివారం ప్రభుత్వ హెల్తు సేంటరు డాక్టర్ సంగేపు గోపి అందుబాటులో ఉంటు గ్రామ ప్రజలకు వైద్యం అందే విధంగా అందుబాటులో ఉంటున్నారని, గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అదేవిధంగా గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రభలుకుండ పరిశ్రాలు పరిశుభ్రం గా ఉంచుకోవాలని కొరారు. కరోనా బుష్టర్ డొసు అందరు తప్పకుండా వేయించుకోవాలని చూచించారు. అనంతరం డాక్టర్ సంగేపు గోపిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి తిరుపతిరావు, డాక్టర్ సంగేపు గోపి, ఏ ఎన్ ఏమ్ తిరుపతమ్మ , ఆశా కార్యకర్త లు కళావతి, రత్న కుమారి,అంగన్వాడీ టీచర్ గౌరమ్మ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా మిరియాల రమణ గుప్త జన్మదిన కార్యక్రమం



మధిర రూరల్ జూన్ 23 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిమిరియాల వెంకట రమణ గుప్తలి జన్మదిన కార్యక్రమాన్ని మధిర పట్టణ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు.మిరియాల రమణ గుప్త చే ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్ కట్ చేసి స్వీట్లు పంచి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా రమణ గుప్తామాట్లాతూ మున్సిపాలిటీ ప్రజలకు కాంగ్రెస్ కార్యకర్తలకు అభిమానులకు నా పుట్టినరోజ్ను సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వారికి. అందరికీ అభినందనలు తెలుపుతూ రమణ గుప్తా కార్యక్రమంలో మునిసిపల్ కౌన్సిలర్ కోన ధని కుమార్, పట్టణ కాంగ్రెస్ నాయకులు పారుపల్లి విజయ్ కుమార్,బాలు నాయక్ ,పట్టణ %అత్‌బ%ు అధ్యక్షుడు షేక్ బాజి,పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్,డివిజన్ కమిటీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, మాగం ప్రసాద్,గౌసుద్దీన్,మల్ల ప్రదీప్, రామారావు,కోట నాగరాజు,బండారు నరసింహ రావు,ఆదిములం శ్రీనివాసరావు, షేక్ రబ్బానీ,మైలవరపు చక్రి,మొదలగువారు పాల్గొన్నారు.

## ఘనంగా లాయర్ సుబ్రహ్మణ్యం సమత వివాహ వార్షికోత్సవ వేడుకలు



మధిర జూన్ 23 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు: ప్రముఖ లాయర్ దేవరపల్లి సుబ్రహ్మణ్యం సమత గారి వివాహ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం పట్టణంలోని మెయిన్ రోడ్డులో వేంచేసి ఉన్న వినాయకుడి గుడి వద్ద ప్రముఖ లాయర్ దేవరపల్లి సుబ్రహ్మణ్యం సమత గారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదానాన్ని మధిర బార్ అసోసియేషన్ అధ్యక్షులు బొజేడ్ల పుల్లారావు న్యాయవాది జింకల రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చేందుకు వివాహ వార్షికోత్సవం సందర్భంగా అన్నదానాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు



# అప్పటి నుంచి ఇప్పటివరకూ అదే టెన్షన్!



యంగ్ హీరోగా తనని తాను నిరూపించుకోవడానికి కిరణ్ అబ్బవరం నిరంతరం తాపత్రయపడుతుంటాడు. జయాపజయాల సంగతి అలా ఉంచితే తవంతు ప్రయత్నంలో ఎలాంటి లోపం లేకుండా చూసుకుంటాడు. అలాంటి కిరణ్ తాజా చిత్రంగా 'సమ్మతమే' రూపొందింది. ప్రవీణ నిర్మించిన ఈ సినిమాకి గోపీనాథ్ రెడ్డి దర్శకత్వం వహించాడు. ఈ నెల 24వ తేదీన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిన్న రాత్రి జరిగింది. ఈ వేదికపై కిరణ్ అబ్బవరం మాట్లాడాడు. "మొదటి నుంచి నేను గమనిస్తున్నాను. సినిమా తీయడం ఒక ఎత్తు .. దానిని రిలీజ్ చేయడం ఒక ఎత్తు. రిలీజ్ చేస్తే థియేటర్లకి జనాలు వస్తారా లేదా టెన్షన్. సినిమా బాగుందనే టాక్ వచ్చేది .. జనాలు మాత్రం థియేటర్స్ కి వచ్చేవారు కాదు. జనాలను థియేటర్స్ కి రప్పించడం ఎలా అనేది నాకు అర్థమయ్యేది కాదు. ఇప్పుడు కూడా అదే టెన్షన్ .. ఇంతవరకూ ఈ సినిమా చూసిన వాళ్లంతా మంచి సినిమా తీశారనే అంటున్నారు. కానీ జనాలు థియేటర్లకు వస్తారా అనేదే డౌటు. అందరికీ నేను రిక్వెస్ట్ చేసేది ఒక్కటే .. థియేటర్ సిస్టాన్ని మనమంతా కాపాడుకుందాం. ఒకప్పుడు గోడపై పోస్టర్ చూసి సినిమాకి వెళ్లేవారు .. ఇప్పుడు హీరో వెళ్లి తలుపు తట్టి మరీ తన సినిమా చూడామని అడిగే పరిస్థితి వచ్చింది. ఫస్టు నుంచి కూడా నేను ఒకటే మాట చెబుతున్నాను. నా సినిమా కంటెంట్ బాగుంటేనే సినిమాకి రండి .. లేకపోతే రావొద్దు. అలా చేయడం వలన కంటెంట్ విషయంలో నేను మరింత జాగ్రత్తగా ఉంటాను. కొంచెం వెయిట్ చేస్తే ఓటీటీలో వచ్చేస్తుంది కదా అని చూడొద్దు. ఒక సినిమా ఎంతోమంది జీవితాలతో ముడిపడి ఉంటుందనే విషయాన్ని మరిచిపోవద్దు. అల్లు అరవింద్ గారు .. బన్నీ వాసుగారు ఇద్దరూ కూడా నెక్స్ట్ వీక్ 'పక్కా కమర్షియల్' సినిమా పెట్టుకుని నా సినిమా ఫంక్షన్ కి వచ్చారు. అందుకు వాళ్లకి నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వాళ్లతో కాసేపు మాట్లాడితే చాలు మనపై మనకి ఒక నమ్మకం వస్తుంది. వాళ్లు అందించిన సహాయ సహకారాలను ఎప్పటికీ మరిచిపోలేను. ఈ సినిమా చాలా సరదాగా సాగిపోతూ ఉంటుంది. ఇది ఫ్యామిలీతో కలిసి చూసే సినిమా. థియేటర్ కి వెళ్లి ఈ సినిమా చూడండి. తప్పకుండా ఎంజాయ్ చేస్తారు"అని చెప్పుకొచ్చాడు.

## చార్మినార్ ను సందర్శించిన "7 డేస్ 6 నైట్స్" టీమ్!




ప్రముఖ నిర్మాత, దర్శకుడు ఎంఎస్ రాజు 7 డేస్ 6 నైట్స్ అనే యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకులను అలరించబోతున్నారు. సుమంత్ అశ్విన్, మెహర్ చాహల్, రోహన్ మరియు కృతిక శెట్టి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం రేపు ప్రేక్షకుల ముందుకు రానుంది, దీనికి దర్శకత్వం %మీా% రాజు నిర్వహించారు. విడుదలకు ముందు, ప్రధాన పాత్రధారులు చార్మినార్‌ని సందర్శించి తమ సినిమాను ప్రమోట్ చేసుకున్నారు. ప్రముఖ పర్యాటక ప్రదేశానికి ఎంఎస్ రాజుకు ఉన్న అనుబంధం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. 7 డేస్ 6 నైట్స్ టీమ్ ఈ ప్రదేశం చుట్టూ తిరిగారు. తమ సినిమాని థియేటర్లలోకి వచ్చి చూడాలని, సినీ ప్రేమికులనూ అభ్యర్థించారు. సుమంత్ అశ్విన్, రజనీకాంత్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి సమర్థ్ గొల్లపూడి సౌండ్‌ట్రాక్ అందించారు.

# 'లైగర్'ను నాతో చేయమంటే మా నాన్న కాదంటాడా?



ఆకాశ్ పూరి హీరోగా జీవన్ రెడ్డి దర్శకత్వంలో 'చోర్ బజార్' సినిమా రూపొందింది. వీ ఎస్ రాజు ఈ సినిమాను నిర్మించారు. సురేశ్ బొబ్బిలి ఈ సినిమాకి సంగీతాన్ని సమకూర్చాడు. ఈ సినిమాతో కథానాయికగా గెహనా సిప్పీ తెలుగు తెరకి పరిచయమవుతోంది. ఈ నెల 24వ తేదీన ఈ సినిమాను విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించారు. ఈ వేదికపై ఆకాశ్ పూరి మాట్లాడుతూ.. "ఒక రోజున జీవన్ గారు నాకు కాల్ చేసి ఈ సినిమా కోసం నన్ను అనుకుంటున్నట్టుగా చెప్పారు. కథ వినగానే నాకు నచ్చేసింది.. వెంటనే ఓకే చెప్పేశాను. అలా పట్టాలపైకి వెళ్లిన సినిమా ఈ రోజున ఇక్కడి వరకూ వచ్చింది. గెహనాలో మంచి ఫైర్ ఉంది.. ఆ ఫైర్ ఆమెను తప్పకుండా స్టార్ ను చేస్తుంది. ఇక 'అర్చన' గారితో కలిసి పనిచేయడాన్ని నా అదృష్టంగా భావిస్తున్నాను. బండ్ల గణేశ్ గారు వస్తారనీ గానీ.. అలా మాట్లాడతారని గాని నేను ఊహించలేదు. అదిరిపోయే స్పీచ్ ఇచ్చారు. బహుశా ఆయన మాటలు ఈ పాటికి ట్రెండు అవుతుంటాయి. ఆయనకి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ రోజున మా నాన్న ఇక్కడికి రాలేకపోయినా మా బాబాయి వచ్చారు. సాధారణంగా స్టార్ కొడుకు హీరో అయితే అతనిపై అంత సీరియస్ నెస్ ఉండదు. వాళ్ల నాన్నకి అన్నీ ఉన్నాయి.. కొడుక్కి డబ్బు విలువ.. కష్టం విలువ ఏం తెలుస్తాయని లైట్ తీసుకుంటారు. ఎంతటి స్టార్ కొడుకైనా తనలో టాలెంట్ ఉంటేనే సక్సెస్ అవుతాడు. మా నాన్న నాకు అన్నీ ఇచ్చాడు.. కోటలాంటి ఇల్లు.. కార్లు. అవన్నీ మా నాన్నవి.. నావి కావు. పూరి మా ఫాదర్ అనే క్రెడిట్ కార్డును నేను పక్కన పడితే నేను ఒక జీరో అనే విషయం నాకు చాలా రోజుల క్రితమే అర్థమైంది. అప్పుడే నేను ఏం చేయాలా అని ఆలోచన చేశాను. నాకు తెలిసింది సినిమానే.. అందులోనే కష్టపడాలి అనుకు న్నాను. మా అమ్మానాన్నలను బాగా చూసుకోవాలి. నా చెల్లి బాధ్యత నాపై ఉంది. రేపు భవిష్యత్తులో నన్ను నమ్మి నా చేయి పట్టుకుని ఒక అమ్మాయి వస్తుంది.. ఆ అమ్మాయిని బాగా చూసుకోవాలి. మా నాన్న మేడలు.. కార్లు చూసి నేను హీరోను అవ్వాలని అనుకోలేదు. మా నాన్న చేతక్ స్కూటర్ పై తిరుగుతున్నప్పుడే నేను హీరోను కావాలని ఫిక్స్ అయ్యాను. కష్టాలు చూస్తూ పెరిగిన నాకు మీ సపోర్ట్ కావాలి. 'లైగర్' సినిమాను నాతో చేయమని అడిగితే మా నాన్న చేసేవాడే.. కానీ నాకు అది వద్దు. నేను మా నాన్న స్టేజ్ కి నేను వెళ్లాకే ఇద్దరం కలిసి సినిమా చేస్తాము. నాకు కావలసింది మా నాన్న సపోర్ట్ కాదు.. మీ సపోర్ట్" అంటూ చెప్పుకొచ్చాడు.

# మాస్ట్రో ట్రెండ్ మళ్లీ మొదలైనట్టేనా?

70వ దశకం నుంచి ఇళయరాజా పాటలేని సినిమా లేదంటే అతి అతిశయోక్తి కాదు. తమిళ తెలుగు చిత్రాలతో దక్షిణాదిలో తనదైన సంగీతంతో ప్రత్యేకతను చాటుకున్నారు. ప్రతీ పాట ఓ మధురమే అనే స్థాయిలో ఆయన బాణీలు సమకూర్చారు. ఇప్పటికీ ఇళయరాజా సంగీతం అందించిన పాటలు ఎవర్ గ్రీన్ సాంగ్స్ గా నిలిచి సంగీత దర్శకుడిగా ఆయనకు మరెవరూ సాటి లేరని సాటి రారాని నిరూపించాయి. ఇక 80వ దశకం నుంచి తమిళ తెలుగు భాషల్లో ఆయన చేసిన ప్రతీ సినిమా మ్యూజికల్ హిట్టే.. ఆయన పాట లేని సినిమా లేదు. అంతగా దక్షిణాది సినిమాని తనదైన సంగీతంతో మాస్ట్రో ఇళయరాజా శాసించారని చెప్పొచ్చు. వెండితెరపై తరాలు మారుతున్నా తన సంగీతానికున్న క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. కెరీర్ తొలి నాళ్లలో ఇళయరాజా సంగీతాన్ని ఎంతగా ఇష్టపడేవారో ఇప్పటికీ అంతే ఇష్టాన్ని ప్రదర్శిస్తూ ఆయన చేత తమ సినిమాలకు బాణీలు కట్టించుకోవాలని ఎదురుచూస్తున్న దర్శకులు చాలా మందే వున్నారు. 2010 తరువాత ఇళయారాజా ప్రభావం కొంత వరకు తగ్గినా తిరిగి ఆయనే కావాలని వెంట పడుతున్న దర్శకులు హీరోలు చాలా మందే వున్నారు. తాజాగా మళ్లీ ఆయన వరుసగా క్రేజీ సినిమాలు అంగీకరిస్తుండటంతో అంతా మాస్ట్రో ట్రెండ్ మళ్లీ మొదలైనట్టేనా అని అంటున్నారు. తెలుగులో మోహన్ బాబు నటించిన 'సన్ ఆఫ్ ఇండియా' మూవీకి సంగీతం అందించారు ఇళయరాజా. ఈ మూవీ తరువాత ఆయన




యంగ్ హీరో నాగచైతన్య సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వెంకట్ ప్రభు ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్స్ బ్యానర్ పై ఈ మూవీని నిర్మాత శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్నారు. తెలుగు తమిళ భాషల్లో ఏక కాలంలో రూపొందనున్న ద్వి భాషా చిత్రమిది. ఇందులో నాగచైతన్యకు జోడీగా బేబమ్మ కృతిశెట్టి హీరోయిన్ గా నటిస్తోంది. ఇదే మూవీకి మాస్ట్రో ఇళయరాజాతో కలిసి ఆయన తనయుడు క్రేజీ మ్యూజిక్ డైరెక్టర్ యువన్ శంకర్ రాజా సంగీతం అందించబోతున్నారు. ఇలా ఇద్దరు తండ్రీ కొడుకులు కలిసి సంగీతం అందిస్తున్న సినిమా ఇదే కావడం విశేషం. గోపీచంద్ నటించిన 'ఆక్సిజన్' తరువాత తెలుగులో మంచి సినిమాకు మాత్రమే సంగీతం అందిస్తానని గత కొంత కాలంగా తెలుగు సినిమాలకు యువన్ శంకర్ రాజా దూరంగా వుంటూ వస్తున్నారు. తాజాగా తండ్రి ఇళయరాజాతో కలిసి నాగచైతన్య చిత్రానికి సంగీతం ఓకే చెప్పడం విశేషం. ఈ ప్రాజెక్ట్ కు ముందే శర్వానంద్ హీరోగా యంగ్ డైరెక్టర్ కృష్ణ చైతన్య తెరకెక్కించనున్న మూవీ స్టోరీ తనని ఇన్స్పైర్ చేసింది కాబట్టే దాదాపు ఆరేళ్ల విరామం తరువాత మళ్లీ తెలుగు సినిమా కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారట యువన్. ఈ మూవీ తరువాతే నాగచైతన్య – వెంకట్ ప్రభుల మూవీని ఓకే చేయడం గమనార్హం.

# కరణ్ తో కాఫీకి రెడీ అయిన సమంత




పాన్ ఇండియా స్టార్ డమ్ తో దేశంలోనే గొప్ప ఫాలోయింగ్ ఉన్న స్టార్ గా వెలిగిపోతోంది సమంత. ఫ్యామిలీమ్యాన్ 2 సిరీస్ లో రాజీ పాత్రతో హిందీ ఆడియెన్ కి కనెక్టయిపోయిన సామ్ ఆ తర్వాత 'పుష్ప' చిత్రంలో ఊ అంటావా.. సాంగ్ తో దేశవ్యాప్తంగా యువతరానికి మరింతగా చేరువైంది. హిందీ చిత్రసీమలో ప్రస్తుతం వరుస అవకాశాల్ని అందుకుంటోంది. తాజా సమాచారం మేరకు.. సమంత కండల హీరో సల్మాన్ భాయ్ సరసన క్రేజీ ఆఫర్ అందుకుందని తెలిసింది. నో ఎంట్రీ సీక్వెల్లో సామ్ ని ఎంపిక చేసారని టాక్ వినిపిస్తోంది. ఇంతలోనే కాఫీ విత్ కరణ్ షోతో అభిమానుల ముందుకు రాబోతోంది. స్టార్ హీరోయిన్ సమంత కొన్ని రోజుల క్రితం పాపులర్ రియాలిటీ షో కోసం కరణ్ జోహార్ తో షూటింగులో పాల్గొంది. అయితే ఈ షోలో సామ్ తో పాటు కాఫీ తాగే స్టార్ హీరో ఎవరో రివీల్ కాలేదు. ఇప్పటి వరకు ఏ నటుడితో సామ్ షోలో పాల్గొంటోంది అనేది తెలియలేదు. తాజా సమాచారం మేరకు...సూపర్ స్టార్ అక్షయ్ కుమార్ తో కలిసి షో కోసం షూటింగులో పాల్గొందని తెలిసింది. ఈ షోలో చాలా విషయాల్ని సమంత మాట్లాడనుంది. చైతో విడాకుల గురించి సమంత మొదటిసారిగా ఓపెన్ కానుందని కూడా గుసగుసలు వినిపిస్తున్నాయి. దీంతో కరణ్ షో కోసం నిరీక్షణ పెరిగింది. అభిమానుల్లో ఉత్కంఠ అంతకంతకు పెరుగుతోంది. ఇక ఖిలాడీ అక్షయ్ కుమార్ తో సమంత ఎంట్రీ షోను రంజుగా మారుస్తుందడంలో సందేహం లేదు. జూలై 8 నుండి డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో 'కాఫీ విత్ కరణ్' ప్రసారం కానుంది. పలువురు టాప్ సెలబ్రిటీలను కరణ్ ఎంపిక చేసుకోగా ఇందులో సౌత్ కి చెందిన ప్రముఖ స్టార్లు ఉన్నారు. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. సమంత గత చిత్రం 'కాతు వాకుల రెండు కాదల్' సంతృప్తికర ఫలితాన్ని అందించింది. నయనతార– విజయ్ సేతుపతి– సమంత ప్రధాన పాత్రల్లో విఘ్నేష్ శివన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి ప్రేక్షకులు విమర్శకుల నుండి అద్భుతమైన స్పందన లభించింది. బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను రాబట్టింది. మరోవైపు సామ్ నటిస్తున్న 'యశోద' చివరి షెడ్యూల్ షూటింగ్ లో ఉంది. ఈ చిత్రం ఆగస్టు 12న విడుదల కానుంది. అలాగే తన 'శాకుంతలం' విడుదల కోసం ఎదురు చూస్తోంది. విజయ్ దేవరకొండతో కలిసి నటిస్తున్న 'ఖుషీ' షెడ్యూళ్లు కొనసాగుతున్నాయి. రెండవ షెడ్యూల్ జూన్ 8 నుండి కొనసాగుతోంది. అలాగే అవెంజర్స్ మేకర్స్ రస్సో బ్రదర్స్ నిర్మిస్తున్న 'సిటాడెల్'లోనూ సామ్ నటిస్తోంది. వరుణ్ ధావన్– సమంత ప్రధాన పాత్రల్లో రాజ్ నిడిమోరు –కృష్ణ డికె దర్శకత్వంలో ఈ సిరీస్ తెరకెక్కనుంది. జూలై నుంచి ఈ సిరీస్ సెట్స్ పైకి వెళుతుందని సమాచారం. ఫ్యామిలీమ్యాన్ 2 తర్వాత సామ్ కి రాజ్ అండ్ డీకేతో అద్భుత అవకాశమిది. బాఫ్టా–విజేత దర్శకుడు ఫిలిప్ జాన్ తెరకెక్కించనున్న చిత్రం 'అరేంజ్ మెంట్స్ ఆఫ్ లవ్'తో సమంత హాలీవుడ్ లోకి అడుగుపెట్టనుంది.

# చైతు నెక్ట్స్ లో ఈ యంగ్ హీరోయిన్ ఫిక్స్!

అక్కినేని వారి యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో అక్కినేని నాగ చైతన్య హీరోగా ఇప్పుడు పలు టాలీవుడ్ సినిమాలతో పాటుగా హిందీలో చేసిన సినిమా కూడా సిద్ధంగా ఉన్నాయి. అయితే చైతు లైనప్ లో రీసెంట్ గా కోలీవుడ్ కి చెందిన ప్రముఖ దర్శకుడు వెంకట్ ప్రభు కూడా లైన్ లోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ కాంబోలో నాగ చైతన్య 22వ సినిమా చేయబోతున్నారు. అయితే ఇప్పుడు మేకర్స్ ఈ సినిమాపై ఇంట్రెస్టింగ్ అప్డేట్ ని అందించారు. ఈ చిత్రంలో హీరోయిన్ యంగ్ అండ్ టాలెంటెడ్ బ్యూటీ కృతి శెట్టి ని ఎంపిక చేసినట్టుగా ఇప్పుడు అనౌన్స్ చేశారు. దీనితో కాంబో నుంచి మరో సినిమా రాబోతుంది అని చెప్పాలి. ఈ ఏడాదిలోనే ఈ ఇద్దరు హీరో హీరోయిన్ లు నటించిన "బంగార్రాజు" ఎంత పెద్ద హిట్ అయ్యిందో చూసాము. మరి ఈ సినిమాకి ఏం మ్యాజిక్ చేస్తారో చూడాలి.





PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989